షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 216 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ మంగళవారం 18 జూన్ 2024 పేజీలు 8 : వెల 3/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 216 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE June 18, 2024 PAGES : 8 PRICE : 3/-

## గంజాయి విక్రయాలకు చెక్‌పెడతాం

అన్ని నియోజకవర్గాల్లో ప్రజాదర్బార్ పరిశీలన

మంత్రి నారా లోకేశ్ వెల్లడి

అమరావతి,జూన్17(షణ్ముఖవెలుగు): రాబోయే 100 రోజుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా గంజాయి విక్రయాలకు చెక్ పెడతామని మంత్రి నారా లోకేశ్

మిగతా 2లో..



# ఘోర ప్రమాదం

## బెంగాల్లో ఆగివున్న రైలును ఢీకొన్న గూడ్స్

## కాంచన్‌జంగా ఎక్స్‌ప్రెస్‌కు తీవ్ర ప్రమాదం

## మూడు బోగీలు ధ్వంసం..15మంది మృతి

సహాయక చర్యలకు ఆదేశించిన సిఎం మమతా

రైలు ప్రమాద ఘటనపై రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి


మృతుల కుటుంబాలకు సానుభూతి ప్రకటన

మృతుల కుటుంబాలకు పది లక్షల చొప్పున సాయం ప్రకటన



కోల్‌కతా,జూన్17(షణ్ముఖవెలుగు): పశ్చిమ బెంగాల్లోని రంగపనీర్ స్టేషన్ సమీపంలో సోమవారం ఉదయం ఘోర రైలు ప్రమాదం చోటుచేసుకుంది. ఆగి ఉన్న కాంచనజంగా ఎక్స్‌ప్రెస్ రైలును వెనుక నుంచి వేగంగా వచ్చిన గూడ్స్ రైలు ఢీకొట్టింది. దీంతో కాంచనజంగా ఎక్స్‌ప్రెస్ రైలు వెనుక మూడు బోగీలు తీవ్రంగా దెబ్బ తిన్నాయి. ఈ ప్రమాదంలో ఇప్పటి వరకు 15 మంది ప్రయాణికులు మృతి చెందగా, 60 మంది గాయపడ్డారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. అసోంలోని సిల్చార్ నుంచి కోల్‌కతాలోని సీల్దాకు వెళ్తున్న కాంచనజంగా ఎక్స్‌ప్రెస్ సిలిగురి దాటిన తర్వాత రంగ్‌పనీర్ స్టేషన్ సమీపంలో ప్రమాదానికి గురైందని చెబుతున్నారు. ఈ ప్రమాదంలో రైలు వెనుక భాగంలో ఉన్న మూడు బోగీలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ ప్రమాదంలో రెండు ప్రయాణీకుల బోగీలు, ఒక పార్శిల్ బోగీ దెబ్బతిన్నట్లు రైల్వేశాఖ నుంచి సమాచారం అందింది. ఈ ఘటనలో మరికొంత మంది గాయపడగా, క్షతగాత్రులను ఆసుపత్రులకు తీసుకెళ్లారు. రెస్క్యూ టీమ్‌లు ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించాయి. ఈ ప్రమాదం నేపథ్యంలో ఆ ప్రాంతంలో రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

మిగతా 2లో..



# పోలవరం ప్రజల ప్రాజెక్ట్

పోలవరం పనులను టీడీపీ 72 శాతం పూర్తి చేసి ఇస్తే.. ప్రాజెక్టు విషయంలో గత ప్రభుత్వం చేయకూడని తప్పులు చేసిందని విమర్శించారు. గత ప్రభుత్వం పనులను కొనసాగించి ఉంటే.. పోలవరం ప్రాజెక్టు 2020లోనే పూర్తయి ఉండేదన్నారు. తాను ఇప్పటివరకూ పోలవరాన్ని 31 సార్లు సందర్శించానని, తన కష్టాన్నంతా బూడిదలో పోసిన పన్నీరుగా మార్చారని ఆవేదన వ్యక్తం చేశారు సీఎం చంద్రబాబు నాయుడు. పట్టుబట్టి ఏడు మండలాలను ఏపీలో విలీనం చేయించాం కాబట్టే.. పోలవరాన్ని కట్టగలిగామని చెప్పారు. గత ప్రభుత్వం వస్తూ వస్తూనే ఏజెన్సీని మార్చిందని, దాంతో జవాబుదారితనం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరంభం నుంచి ఇప్పటి వరకూ పోలవరం అనేక అవాంతరాలను ఎదుర్కొందని, డయాఫ్రమ్ వాల్ 35 శాతం డ్యామేజ్ అయిందని తెలిపారు. రూ.550 కోట్ల వ్యయంతో నిర్మించిన కాఫర్ డ్యామ్ ల మధ్య గ్యాప్ ను పూడ్చలేకపోయారని విమర్శించారు.

పోలవరంను సర్వనాశనం చేసిన జగన్

రాజకీయాల్లో ఉండదగిన వ్యక్తి కాదు

కలల ప్రాజెక్టును పూర్తిగా దెబ్బతీసారు

వేలకోట్లు వృధా చేసిన నాటి పాలకుడు

గట్టిగా కష్టపడితే మరో నాలుగేళ్లు పడుతుంది

పోలవరంపై అధికారులతో సమీక్షించిన చంద్రబాబు

పోలవరం,జూన్17(షణ్ముఖవెలుగు): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు అనేక సంక్షోభాలను ఎదుర్కొందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు కోసం తాను పడిన కష్టాన్ని జగన్ బూడిదలో పోసిన పన్నీరు చేశారని మండిపడ్డారు. ఈ ప్రాజెక్టుకు ఎలాంటి ఆటంకాలు రాకూడదనే ఉద్దేశంతో తెలంగాణలోని ఏడు మండలాలను ఏపీలో విలీనం చేసేలా ఆనాడు కేంద్రాన్ని ఒప్పించాను. ప్రాజెక్టు మొదలు పెట్టిన దగ్గర నుంచి ఎన్నో సంక్షోభాలు ఎదురయ్యాయి. జాతీయ ప్రాజెక్టుగా విభజన చట్టంలో చేర్చడంతో తెదేపా

మిగతా 2లో..

## వయనాడ్‌ను వదులుకున్న రాహుల్

ఖర్గే నివాసంలో జరిగిన భేటీలో చర్చ

రాయబరేలి నుంచి ఎంపిగా

కొనసాగాలని నిర్ణయం

వయనాడ్ నుంచి ప్రియాంక పోటీకి

కాంగ్రెస్ గ్రీన్ సిగ్నల్



న్యూఢిల్లీ,జూన్17(షణ్ముఖవెలుగు): వయనాడ్, రాయబరేలి లోక్‌సభ స్థానాల్లో గెలిచిన కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ కీలక నిర్ణయం తీసుకున్నారు. రెండు నియోజకవర్గాల్లో ఒక సీటును వదులుకోవాల్సి రావడంతో తమ కుటుంబానికి అండగా ఉన్న

మిగతా 2లో..

## గంజాయిని ఉక్కుపాదంతో అణచివేస్తాం

విశాఖను గంజాయి కేంద్రంగా చేసిన జగన్

టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేస్తున్నట్లు హోంమంత్రి ప్రకటన

తొత్తులుగా వ్యవహరించిన వారు వెళ్లిపోవచ్చు

శాంతిభద్రతలలో ఎవరు తప్పుచేసినా వదిలిపెట్టే ప్రసక్తేలేదు

వైకాపా నేతలకు కొంతమంది పోలీసులు తొత్తులుగా పనిచేశారు

విశాఖపట్నం,జూన్17(షణ్ముఖవెలుగు): ఏపీలో విచ్చలవిడిగా పెరిగిపోయి గంజాయి వాడకం, విక్రయాలపై హోంమంత్రి అనిత స్పందించారు. ఆంధప్రదేశ్‌లో గంజాయి విచ్చలవిడిగా పెరిగిపోయిందని, మాజీ సీఎం జగన్ గంజాయిని కట్టడి చేయడానికి కనీసం ఒక్క రివ్యూ నిర్వహించలేదని మండిపడ్డారు. విశాఖను పరిపాలనా రాజధానిగా చేస్తామని చెప్పిన జగన్.. గంజాయి రాజధానిగా మార్చారని విమర్శలు గుప్పించారు. వైసీపీ నాయకులు కూడా గంజాయిని అమ్ముకుంటున్నారని, సోమవారం నుంచి గంజాయి ఉక్కుపాదం మోపుతున్నామని హెచ్చరించారు. గంజాయి అరికట్టడానికి

మిగతా 2లో..



## ఇవిఎంలను ట్యాంపర్ చేసి చూపండి

ఎలన్ మస్క్‌కు పురందేశ్వరి ఛాలెంజ్

అమరావతి,జూన్17(షణ్ముఖవెలుగు): ఇవిఎంల ట్యాంపరింగ్‌పై అమెరికాకు చెందిన వ్యాపార దిగ్గజం ఎలన్ మస్క్ చేసిన వ్యాఖ్యలపై బీజేపీ ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి ఘాటు విమర్శలు చేశారు. ఒకసారి ఇసి అనుమతితో ఇవిఎంలను ట్యాంపర్ చేసి చూడాలని ఛాలెంజ్

మిగతా 2లో..



## ఆర్థికశాఖ కార్యదర్శికి ఝలక్

విధుల్లోంచి రిలీవ్ కాకుండా సిఎస్ ఆదేశాలు


అమరావతి,జూన్17(షణ్ముఖవెలుగు): ఆంధ్రప్రదేశ్ ఆర్థిక శాఖ కార్యదర్శి సత్యనారాయణకు రాష్ట్ర ప్రభుత్వం ఝలక్ ఇచ్చింది. బాధ్యతల నుంచి రిలీవ్ కావొద్దని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ఆయనకు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో ఎన్టీయే ప్రభుత్వం ఏర్పడడంతో మూడ్రోజుల కిందట సత్యనారాయణ నేరుగా వెళ్లి నార్త్ ఈస్టర్న్ రైల్వేలో జాయిన్ అయ్యారు. రైల్వే ఉన్నతాధికారులు సైతం ఆయనకు వెంటనే పోస్టింగ్ ఇచ్చారు. జాయినింగ్ రిపోర్ట్ ఇవ్వాలంటే సత్యనారాయణకు రిలీవింగ్ ఆర్డర్ కావాలి. ఈలోపే విషయం తెలుసుకున్న సీఎస్ నీరబ్ కుమార్ రిలీవ్ కావొద్దంటూ ఆదేశించారు.

## స్పీకర పదవికోసం కసరత్తు

ప్రచారంలో అయ్యన్న పాత్రుడి పేరు

అమరావతి,జూన్17(షణ్ముఖవెలుగు): ఆంధ్రప్రదేశ్‌లో కొత్త ప్రభుత్వం కొలువు దీరినందున ఇక స్పీకర్ ఎవరన్న చర్చ సాగుతోంది. సమర్థుడైన వారే స్పీకర్‌గా ఉంటే మంచింది. ఈక్రమంలో సమర్థులకు పదవులు ఇచ్చేందుకు బాబు కసరత్తు చేస్తున్నట్లుగా సమాచారం. మాజీమంత్రి , సీనియర్ నేత అయ్యన్న పాత్రుడుకు స్పీకర్ పదవి ఇచ్చే అవకావం ఉందని ప్రచారం సాగుతోంది. మంత్రి పదవి రాకపోవడంతో ఆయన కొంత ఆసంతృప్తిలో ఉన్నారు. దీంతో ఆయనకు స్పీకర్ పదవి వస్తుందని అంటున్నారు. ఈ క్రమంలో జనసేనకు మరో కీలక పదవి వరించే ఛాన్స్ ఉందని తెలుస్తోంది. ఇప్పటికే మంత్రివర్గంలో జనసేనకు సముచిత స్థానం కల్పించారు. మూడు మంత్రిపదవులు ఇచ్చారు. పవన్ కల్యాణ్‌కి ఉప ముఖ్యమంత్రి చేశారు. ఈ క్రమంలోనే మరో కీలకమైన బాధ్యతను జనసేన నేతలకు అప్పగించాలని చంద్రబాబు యోచిస్తున్నట్లు తెలుస్తోంది. జనసేన 21 ఎమ్మెల్యే

మిగతా 2లో..



## వైసిపికి మాజీమంత్రి శిద్దా రాజీనామా

టిడిపిలోకి ఎంట్రీ లేదని తేల్చేసిన నేతలు

అమరావతి,జూన్17(షణ్ముఖవెలుగు): ఆంధప్రదేశ్ సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ఘోర పరాజయం తర్వాత ఒక్కొక్కరుగా రాజీనామా చేయడం మొదలుపెట్టారు. మాజీ మంత్రి, సీనియర్ నేత రావెల కిశోర్ బాబుతో

మిగతా 2లో..





## 19న వైకాపా విస్తృతస్థాయి సమావేశం

పార్టీ నేతలకు దిశానిర్దేశం చేయనున్న జగన్

తాడేపల్లి ప్యాలెస్‌కు ప్రైవేట్ సెక్యూరిటీ

సొంతంగానే నియమించుకున్న జగన్

అమరావతి,జూన్17(షణ్ముఖవెలుగు): ఈనెల 19న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం జరగనుంది. పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధ్యక్షతన ఈనెల 19న ఉదయం 10:30గంటలకు తాడేపల్లి

మిగతా 2లో..

## గంజాయి విక్రయాలకు చెక్‌పెడతాం

మొదటిపేజీ తరువాయి..

అన్నారు. ప్రజా దర్బార్‌ను అన్ని నియోజకవర్గాల్లో నిర్వహించే అంశాన్ని పరిశీలిస్తున్నామని తెలిపారు. బక్రీద్ సందర్భంగా మంగళగిరి ఈద్గాలో నిర్వహించిన ప్రార్థనల్లో ఆయన పాల్గొన్నారు. ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం లోకేశ్ మీడియాతో మాట్లాడారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ముగ్గురు తెదేపా కార్యకర్తలను వైకాపా నేతలు హత్య చేసినా సంయమనం పాటిస్తున్నామన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించవద్దన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు నడుచుకుంటున్నామని చెప్పారు. తమ కార్యకర్తలకు ఆగ్రహం వ్యక్తం చేస్తే వాళ్లు ఎక్కడ ఉంటారో తెలుసుకోవాలన్నారు. రుషికొండ ప్యాలెస్ వ్యవహారంలో ఇంకా బయటికి రావాల్సిన చిత్రాలు చాలా ఉన్నాయని వ్యాఖ్యానించారు. మంగళగిరి ప్రజల కోసం మంత్రి నారా లోకేశ్ నిర్వహిస్తున్న 'ప్రజాదర్బార్'కు అనూహ్య స్పందన లభిస్తోంది. గత రెండు రోజులుగా ఆయన ప్రజా దర్బార్ పేరిట ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న విషయం తెలిసిందే. సోమవారం కూడా నియోజకవర్గానికి చెందిన ప్రజలు ఉండవల్లిలోని ఆయన నివాసానికి తరలివచ్చి తమ సమస్యలను లోకేశ్ దృష్టికి తీసుకువచ్చారు. జీతాలు పెంచాలని అంగన్వాడీ టీచర్లు, బదిలీల కోసం ఉపాధ్యాయులు, ఉపాధి కల్పించాలని నిరుద్యోగులు ఆయనకు విన్నవించారు. విద్య, వైద్య ఖర్చులకు సాయం అందించాలని పలువురు కోరారు. వైకాపా నేతలు అధికారాన్ని అడ్డుపెట్టుకుని భూములను బలవంతంగా లాక్కున్నారని, తమకు న్యాయం చేయాలని పెద్దఎత్తున ఫిర్యాదులు అందాయి. అందరి సమస్యలను ఓపికగా విన్న లోకేశ్... సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చూపుతామంటూ వారికి భరోసా ఇచ్చారు.

## వయనాడ్‌ను వదులుకున్న రాహుల్

మొదటిపేజీ తరువాయి..

రాయబరేలిని రాహుల్ ఎంచుకున్నారు. వయనాడ్ సీటును వదులుకున్నారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నివాసంలో సోమవారం సాయంత్రం జరిగిన సమావేశంలో ఈ కీల నిర్ణయం తీసుకున్నారు. వయనాడ్ నియోజకవర్గాన్ని రాహుల్ ఖాళీ చేయడంతో అక్కడ జరిగే ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిగా రాహుల్ సోదరి ప్రియాంక గాంధీ వాద్రా ని పోటీలోకి దింపాలని కూడా పార్టీ అగ్రనేతలు నిర్ణయం తీసుకున్నారు. దీంతో ప్రియాంక గాంధీ ఎన్నికల రాజకీయాల్లోకి అడుగుపెట్టడం ఇదే మొదటిసారి కానుంది. ఖర్గే నివాసంలో జరిగిన సమావేశంలో సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్ పాల్గొన్నారు. రాహుల్ గాంధీ 2019 ఎన్నికల్లో ఉత్తరప్రదేశ్‌లోని అమేథీతో పాటు కేరళలోని వయనాడ్‌లో పోటీ చేయగా, అమేథీలో ఓటమిని చవిచూశారు. అయితే, వయనాడ్ నుంచి ఘనవిజయం సాధించారు. రాయబరేలి నుంచి వరుసగా ఎన్నికవుతూ వస్తున్న సోనియాగాంధీ 2024 లోక్‌సభ ఎన్నికల్లో పోటీకి దూరమవుతున్నట్టు ప్రకటించారు. అనంతరం ఆమె రాజ్యసభకు ఎన్నికయ్యారు. దీంతో అటు వయనాడ్‌తో పాటు ఇటు రాయబరేలి నుంచి కూడా వ్యూహాత్మకంగా రాహుల్‌ను కాంగ్రెస్ పార్టీ బరిలోకి దింపింది. అందుకు తగ్గట్టే ఈ రెండు నియోజకవర్గాల్లోనూ రాహుల్ భారీ మెజారిటీతో గెలుపొందారు. అయితే, రెండు నియోజకవర్గాల్లో ఏదో ఒక నియోజకవర్గాన్ని వదులుకోవాల్సి రావడంతో కాంగ్రెస్ సోమవారంనాడు మరోసారి వ్యూహాత్మకంగా వ్యవహరించింది. వయనాడ్ సీటును రాహుల్ వదులుకోవడం ద్వారా అక్కడ జరిగే ఉప ఎన్నికల్లో ప్రియాంక గాంధీని రంగంలోకి దించాలని, ప్రియాంకను తిరిగి గెలిపించడం ద్వారా రెండు సీట్లు తమకు చాలా కీలకమనే సంకేతాలు పంపాలని కాంగ్రెస్ నిర్ణయించుకుంది. రాయబరేలి సీటును రాహుల్ గాంధీ ఉంచుకోవాలని, వయనాడ్‌లో ప్రియాంక గాంధీని పోటీలోకి దింపాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకున్నట్టు సమావేశానంతరం మీడియాతో మాట్లాడుతూ కేసీ వేణుగోపాల్ తెలిపారు. పార్టీ నిర్ణయంతో ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉన్నారని చెప్పారు. కేరళ ప్రజలకు ప్రియాంక అంటే చాలా ఇష్టమని, భారీ మెజారిటీతో ఆమె గెలుస్తారని అన్నారు.కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ.. ఈ సార్వత్రిక ఎన్నికల్లో రెండు చోట్లా పోటీ చేసి విజయం సాధించిన విషయం తెలిసిందే. వయనాడ్, రాయ్‌బరేలీ నుంచి ఆయన గెలుపొందారు. వీటిలో ఏ స్థానాన్ని వదులుకుంటారని సర్వత్రా ఆసక్తి నెలకొంది. తాజాగా దీనిపై రాహుల్ నిర్ణయం తీసుకున్నారు. వయనాడ్ ఎంపీ సీటును ఆయన వదులుకోనున్నారు. రాయ్‌బరేలీ ఎంపీగా ఆయన కొనసాగనున్నారు. ఈ మేరకు ఏఐసీసీ భేటీలో ఈ అంశంపై చర్చ జరిగింది. రాహుల్‌గాంధీ వయనాడ్‌ను వదులుకుంటారని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే ప్రకటించారు. దీంతో వయనాడ్‌లో జరగనున్న ఉప ఎన్నికలో పోటీ చేసేందుకు ఆయన సోదరి, కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీకి ఛాన్స్ దక్కింది. ప్రత్యక్ష రాజకీయాల్లో పోటీ చేయడం ఆమెకు ఇదే తొలిసారి. ఈ సందర్భంగా ఖర్గే మాట్లాడుతూ.. రాయ్‌బరేలీ కాంగ్రెస్ కంచుకోటగా పేరొందింది. అక్కడి ప్రజలు గాంధీ కుటుంబంపై ఎంతో అభిమానం చూపుతున్నారు. అందుకే ఆ స్థానాన్నే రాహుల్ ఎంచుకోవాలని పార్టీ నిర్ణయించింది. ఇది కాంగ్రెస్ పార్టీకి మేలు చేస్తుందని భావిస్తున్నాం. వయనాడ్ ప్రజలకు కూడా కాంగ్రెస్‌పై ఎనలేని అభిమానం చూపుతున్నారు. వారి కోసం ప్రియాంకను బరిలోకి దింపుతున్నాం' అని ఖర్గే వెల్లడించారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ భావోద్వేగానికి గురయ్యారు. 'నా పోరాటానికి వయనాడ్ ప్రజలు ఎంతో మద్దతిచ్చారు. ఆ స్థానాన్ని వదులుకోవడానికి ఎంతో మదనపడ్డా. అక్కడి ప్రజలతో నా బంధం కొనసాగుతూనే ఉంటుంది. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటాం. ప్రియాంక వయనాడ్ ఉత్తమ ప్రతినిధి కాబోతుందని నమ్ముతున్నా అని రాహుల్ పేర్కొన్నారు. నేను మహిళనైనా వయనాడ్ నుంచి పోరాడగలను. రాహుల్ అక్కడ లేరనే భావనను వయనాడ్ ప్రజలకు కలగనివ్వను' అని ప్రియాంక గాంధీ పేర్కొన్నారు.

## స్పీకర పదవికోసం కసరత్తు

మొదటిపేజీ తరువాయి..

స్థానాల్లో విజయం సాధించింది. దీంతో వాళ్లకు మూడు మంత్రిపదవులు దక్కాయి. దీంతోపాటు ఉప ముఖ్యమంత్రి పదవి కూడా వరించింది. ఇప్పుడు డిప్యూటీ స్పీకర్ పదవిని కట్టబెట్టాలని చంద్రబాబు ఆలోచిస్తున్నారు. ఈ రేసులో తాడేపల్లి ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ ఉన్నట్టు తెలుస్తోంది. చివరి నిమిషంలో లోకం మాదవి పేరు కూడా పరిశీలనలోకి వచ్చింది. ఇప్పటి వరకు స్పీకర్ ఎవరనేది తేలలేదు. చాలామంది పేర్లు వినిపిస్తున్నప్పటికీ అయ్యన్న పాత్రుడు పేరు దాదాపు ఖాయంగా కనిపిస్తోంది. తన సన్నిహితుల వద్ద కూడా ఈ విషయాన్ని అయ్యన్న ప్రస్తావించినట్టు చెప్పుకుంటున్నారు. స్పీకర్ పదవి అయ్యన్నకు దాదాపు ఖరారు అయిపోయిందని అంటున్నారు. ఇప్పుడు డిప్యూటీ కూడా బుద్దప్రసాద్, బొలిశెట్టి, లోకం మాధవిలో ఒకరి ఖరారు కానుంది. బుధవారం నుంచి తొలి అసెంబ్లీ సమావేశాలు జరగనున్నాయి. మొదట ప్రొటెం స్పీకర్‌గా సీనియర్ నాయకుడు ఉంటారు. ఎన్నికల్లో విజయం సాధించిన ఎమ్మెల్యేలతో ప్రొటెం స్పీకర్ ప్రమాణం చేయిస్తారు. అనంతరం స్పీకర్, డిప్యూటీ స్పీకర్ ఎంపిక జరుగుతుంది. మరోవైపు చీఫ్‌విప్ పదవి టీడీపీ సీనియర్ నేత దూళ్లిపాళ్ల నరేంద్రకు ఇవ్వనున్నారని సమాచారం.

## గంజాయిని ఉక్కుపాదంతో అణచివేస్తాం

మొదటిపేజీ తరువాయి..

టాస్క్ ఫోర్స్‌ని ఏర్పాటు చేస్తున్నామని హోంమంత్రి అనిత ప్రకటించారు. రాత్రి 8 తర్వాత చీకట్లో గుంపులు గుంపులుగా ఉన్న వారిపై పోలీసుల చర్యలు ఉంటాయని ఆమె వార్నింగ్ ఇచ్చారు. గంజాయి తీసుకున్న వారికి సంబంధించిన సమాచారం ఇస్తే పారితోషికం ప్రకటిస్తామని ప్రకటించారు. గడిచిన 5 సంవత్సరాల్లో పోలీస్ వ్యవస్థను నిర్వీర్యం చేశారని, పోలీసులకు ఏ అలవెన్స్‌లు ఇవ్వలేదని విచారం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఈవ్‌టీజింగ్‌పై కఠిన చర్యలు తీసుకుంటామని హోంమంత్రి అనిత హెచ్చరించారు. జగన్ ప్రభుత్వం రాష్ట్రంలో కనీసం పోలీస్ అకాడమిని కూడా ఏర్పాటు చెయ్యలేదని, పోలీస్ వ్యవస్థకు వచ్చిన ఫండ్స్‌ను



పక్కదోవ పట్టించారని మంత్రి విమర్శించారు. తాము వైసీపీ వాళ్లపై దాడి చెయ్యాలనుకుంటే ఎప్పుడో చేసేవాళ్లమని, కానీ తాము కక్ష సాధింపు చర్యలకు పాల్పడబోమని వ్యాఖ్యానించారు. 'దిశా చట్టం లేదు. దిశ పోలీస్ స్టేషన్‌ను మహిళా పోలీస్ స్టేషన్‌గా మార్చుతాం. వైసీపీ మూలాలున్న పోలీసులు తప్పుకోండి. లేదంటే పద్ధతి మార్చుకోండి. ఇది రిక్వెస్ట్ మాత్రమే. ఎవరి మీదా కక్ష సాధించబోం. మాది నాయకుడు చెప్పిందే మేము ఫాలో అవుతాం. తప్పు చేసిన వారి మీద చట్టపరంగా చర్యలు తీసుకుంటాం' అంటూ హోమంత్రి అనిత కీలక వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వంలో కొందరు పోలీస్ అధికారులు దురుసుగా ప్రవర్తించారని, స్వామి సేవలో తరించారని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. అలాంటి వారు మారాలని లేకుంటే ఉద్యోగం వదిలి వెళ్లాలని అన్నారు. ఇకపోతే రాష్ట్రంలోని ప్రజలందరికీ మంచి జరగాలని సింహాద్రి అప్పన్న స్వామిని కోరుకున్నానని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. సింహాచలంలో స్వామి వారిని ఆమె దర్శించుకున్నారు. తొలుత ఆలయ అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం అనిత మీడియాతో మాట్లాడారు. మంత్రి పదవి వచ్చిన తర్వాత అప్పన్న స్వామిని దర్శించుకోవాలని ఇక్కడికి వచ్చానని తెలిపారు. సింహాచలం దేవస్థానం భూములు ఒక్క గజం కూడా అన్యాక్రాంతం కాకుండా చూస్తానన్నారు. పంచగ్రామాల భూ సమస్యకు త్వరలోనే పరిష్కారం లభిస్తుందని చెప్పారు. వైకాపా ప్రభుత్వంలో కొంతమంది పోలీసు అధికారులు ఆ పార్టీ నేతలకు తొత్తులుగా పనిచేశారని అనిత విమర్శించారు. ఇప్పటికీ వారిలో వైకాపా రక్తం ప్రవహిస్తున్నట్లు వ్యవహరిస్తున్నారన్నారు. జగన్‌పై ఇంకా ప్రేమ ఉంటే ఉద్యోగానికి రాజీనామా చేసి ఆ పార్టీ కోసం పనిచేసుకోవాలని హితవు పలికారు. శాంతిభద్రతల విషయంలో ఎవరు తప్పుచేసినా వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. ముఖ్యంగా మహిళలకు అన్యాయం జరగకుండా చూస్తానని తెలిపారు.

## ఘోర ప్రమాదం

మొదటిపేజీ తరువాయి..

ఈ ఘటనపై సమాచారం తెలుసుకున్న పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందించి చీ వేదికగా ఓ పోస్ట్ చేశారు. డార్జిలింగ్ జిల్లాలోని ఫన్‌సిదేవా ప్రాంతంలో జరిగిన సమన్వయంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. పశ్చిమ బెంగాల్‌లో సోమవారం ఉదయాన్నే ఘోర రైలు ప్రమాదం జరిగింది. రెండు రైళ్లు ఢీ కొన్న ఘటనలో మృతుల సంఖ్య 15కి చేరింది. దాదాపు 60 మందికిపైగా తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనపై




విషాద రైలు ప్రమాదం గురించి తెలుసుకుని షాక్ అయ్యానని తెలిపారు. కాంచనజంగా ఎక్స్‌ప్రెస్‌ను గూడ్స్ రైలు ఢీకొట్టింది. ఈ నేపథ్యంలో వైద్యులు, అంబులెన్స్‌లు, విపత్తు బృందాలు రెస్క్యూ, రికవరీ, వైద్య సహాయం కోసం స్థలానికి చేరుకున్నాయని, యుద్ధప్రాతిపదికన చర్యలు చేపడుతున్నారని వెల్లడించారు.

వైద్యులు, అంబులెన్స్‌లు, విపత్తు బృందాలు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని యుద్ధప్రాతిపదికన సహాయ చర్యలు ప్రారంభించినట్లు ఎక్స్ వేదికగా తెలిపారు. కాంచన్‌జంగా ఉన్న అదే ట్రాక్‌పై వెనుకనుంచి వచ్చిన ఓ గూడ్స్ రైలు బలంగా ఢీ కొట్టింది. దీంతో కాంచన్‌జంగా రైలుకు చెందిన ఓ బోగీ గాల్లోకి లేచింది. ప్రమాద తీవ్రతకు గూడ్స్ రైలు బోగీలు చెల్లాచెదురుగా పడిపోయాయి. ఎక్స్‌ప్రెస్ రైలు బోగీలు సైతం పట్టాలు తప్పాయి. ఘటనాస్థలి వద్ద చెల్లాచెదురుగా పడి ఉన్న రైలు బోగీలు చూస్తే ప్రమాద తీవ్రత ఎంత ఎక్కువగా ఉందో తెలుస్తోంది . ఈ ఘటనలో మృతుల సంఖ్య కూడా పెరిగే అవకాశం ఉందని స్థానిక అధికారులు భావిస్తున్నారు.రెండు రైళ్లు ఢీ కొట్టడంతో రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ రూట్‌లో వెళ్లే పలు రైళ్లను అధికారులు దారి మళ్లించారు. మరికొన్నింటిని రద్దు చేశారు. మరోవైపు ఈ ఘటనపై రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ స్పందించారు. ఎన్ఎఫ్ఆర్ జోన్‌లో దురదృష్టకర ప్రమాదం జరిగిందన్నారు. యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు కొనసాగుతున్నట్లు చెప్పారు. రైల్వే, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. 'డార్జిలింగ్‌లో జరిగిన రైలు ప్రమాదంలో పలువురు మరణించిన వార్త బాధ కలిగించింది.మృతుల కుటుంబాలకు సానుభూతి తెలియజేస్తున్నా. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నా' అని రాష్ట్రపతి ఎక్స్‌లో పేర్కొన్నారు. రైలు ప్రమాద ఘటనపై ప్రధాని మోదీ సైతం విచారం వ్యక్తం చేశారు. 'బెంగాల్‌లో జరిగిన రైలు ప్రమాదం బాధాకరం. బాధిత కుటుంబాలకు సంతాపం తెలియజేస్తున్నా. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నా. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి' అని మోదీ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. మృతుల కుటుంబాలకు ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి నుంచి పది లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియాను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. గాయపడిన వారికి రూ.50వేలు ఇస్తామని పీఎంఓ తెలిపింది. అసోంలోని సిల్చార్ నుంచి కోల్‌కతాలోని సెల్దాకు బయల్దేరిన కాంచన్‌జంగా ఎక్స్‌ప్రెస్ రైలును న్యూజల్‌పాయ్ గుడి జంక్షన్ సమీపంలోని రంగపాని స్టేషన్ వద్దకు రాగానే అదే ట్రాక్‌పై వెనుకనుంచి వచ్చిన ఓ గూడ్స్ రైలు బలంగా ఢీ కొట్టింది. దీంతో కాంచన్‌జంగా రైలుకు చెందిన ఓ బోగీ గాల్లోకి లేచింది. ప్రమాద తీవ్రతకు బోగీలు చెల్లాచెదురయ్యాయి. పరిస్థితిని సీఎం మమతా బెనర్జీ సమీక్షించారు. బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. కాగా.. ఈ ఘటనలో మృతుల సంఖ్య ఇంకా పెరుగుతుందని అధికారులు చెబుతున్నారు.

## నేటి కేబినేట్ భేటీ 22కు వాయిదా

### 24 నుంచి అసెంబ్లీ సమావేశాలు

అమరావతి,జూన్17(షణ్ముఖవెలుగు): ఏపీలో కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యాక మంత్రి వర్గం తొలి సమావేశంపై కసరత్తు జరుగుతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన 18న జరగాల్సిన ఏపీ క్యాబినెట్ భేటీ వాయిదా పడింది. జూన్ 22న ఏపీ కేబినెట్ తొలి సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. ఇంకా కొందరు మంత్రులు బాధ్యతలు తీసుకోకపోవడం, ఆయా శాఖల వారీగా నివేదికలు తయారు చేయడానికి సమయం పట్టేలా కనిపిస్తోంది. దాంతో చంద్రబాబు క్యాబినెట్ తొలి భేటీ నాలుగు రోజులు వాయిదా పడినట్లు సమాచారం. జూన్ 24 నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభించాలని భావిస్తున్నారు. దాదాపు 5 రోజుల పాటు ఏపీ అసెంబ్లీ సమావేశాలు నిర్వహించడానికి కూటమి ప్రభుత్వం ప్లాన్ చేస్తోంది. దీనిపై ఏపీ ప్రభుత్వ వర్గాల నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక జూన్ 18న కేబినెట్ తొలి సమావేశం జరపాలని నిర్ణయించారు. ఆ మరుసటి రోజు నుంచి అసెంబ్లీ సమావేశాలు నిర్వహించనున్నట్లు అంతా భావించారు. కానీ కొందరు మంత్రులు ఇంకా బాధ్యతలు తీసుకోలేదు, మరోవైపు అన్ని శాఖల నివేదికలు సిద్ధం కాకపోవడంతో తొలి కేబినెట్ భేటీని తాత్కాలికంగా వాయిదా వేసినట్లు సమాచారం. ఏపీ లాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు చేయడం, డీఎస్సీ పోస్టుల భర్తీ, అన్నా క్యాంటీన్లు ఏర్పాటు లాంటి పలు నిర్ణయాలను కేబినెట్ భేటీలో పెట్టి ఆమోదం తెలపనున్నారు. అనంతరం అసెంబ్లీ సమావేశాలు నిర్వహించి ఎమ్మెల్యే ప్రమాణ స్వీకారం ఉంటుంది. స్పీకర్ ఎన్నిక నిర్వహించి, అనంతరం సమావేశాలు

## పోలవరం ప్రజల ప్రాజెక్ట్



మొదటిపేజీ తరువాయి..

హయాంలోనే 72 శాతం ప్రాజెక్టును పూర్తి చేశాం.15 లక్షల క్యూసెక్కులు స్పిల్ వేపై డిశ్చార్జ్ అవుతాయని అన్నారు. సీఎంగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన తొలిసారిగా పోలవరం ప్రాజెక్టును సందర్శించారు. అధికారులతో సమీక్ష నిర్వహించారు. స్పిల్‌వే, కాఫర్ డ్యామ్, డయాఫ్రమ్ వాల్ పనుల పురోగతి వివరాలను జలవనరుల శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత మీడియాతో చంద్రబాబు మాట్లాడారు. రాజకీయాల్లో ఉండదగని వ్యక్తి వచ్చి రాష్ట్రానికి శాపంగా మారారు. వైకాపా ప్రభుత్వం రాగానే రివర్స్ టెండరింగ్ చేపట్టారు. ఏజెన్సీతోపాటు సిబ్బందినీ మార్చారు. డయాఫ్రమ్ వాల్‌ను గత ప్రభుత్వం కాపాడుకోలేదు. పోలవరం విషయంలో జగన్ క్షమించరాని తప్పులు చేశారు. ఈ ప్రాజెక్టుపై నేను వందసార్లు సమీక్షించా.. 30 సార్లు సందర్శించా. రూ.446 కోట్లతో మరమ్మతులు చేసినా బాగవుతుందనే పరిస్థితి లేదు. సమాంతరంగా డయాఫ్రమ్ వాల్ కడితే రూ.990 కోట్లు ఖర్చవుతుంది. గతంలో ప్రాజెక్టు నిర్మాణం కొనసాగి ఉంటే 2020 చివరినాటికి పూర్తయ్యేది. పోలవరం పూర్తికి నాలుగు సీజన్లు కావాలని అధికారులు చెబుతున్నారు. అన్నీ సవ్యంగా జరిగితేనే నాలుగేళ్లు పడుతుందని అధికారులు అంటున్నారని అన్నారు. ఎలాంటి వ్యక్తి రాజకీయాల్లో ఉండకూడదో ఇదొక కేస్ స్టడీ. రూ.వేల కోట్ల ప్రజాధనం వృథా అయ్యింది. అప్పుడే ప్రాజెక్టు చేపడితే తక్కువ ఖర్చుతో పూర్తయ్యేది. ప్రస్తుతం ప్రాజెక్టు వ్యయం పెరిగింది. నష్టం చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి. ఏజెన్సీని మార్చవద్దని కేంద్రం రాష్ట్రానికి చెప్పింది. అలా మార్చితే ప్రాజెక్టుకు జవాబుదారీ తనం ఉండదని చెప్పారు. ఏజెన్సీలను మార్చడమే ప్రాజెక్టు ఆలస్యానికి కారణం. దీనికి బాధ్యత ఎవరు తీసుకుంటారు?. ప్రజలనే కాదు, మీడియాను, ప్రతిపక్ష



నేతగా నన్ను కూడా ఇక్కడికి రానీయలేదు. ప్రస్తుతం ప్రాజెక్టు అంతా క్లిష్టంగా మారిపోయింది. ఈ చిక్కుముడులు అన్నీ విప్పే ప్రయత్నం చేస్తున్నాం. ఈ ప్రాజెక్టు ద్వారా నదులు అనుసంధానం చేసి రాష్ట్రంలోని ప్రతీ ఎకరాకు నీరు ఇవ్వాలని కలలు కన్నా. రాష్ట్రంలోని ప్రతి వ్యక్తికి చెందిన ప్రాజెక్టు ఇదని చంద్రబాబు అన్నారు. ఇక డ్యామ్ ఎత్తు 45.72 మీటర్ల డ్యాం ఎత్తు ఉంటే 194 టీఎంసీల నీరు నిల్వ ఉంటుందని, ఆ ఎత్తును తగ్గించడానికి ప్రయత్నించారని చంద్రబాబు అన్నారు. స్పిల్ వే ద్వారా 50 లక్షల క్యూసెక్కుల నీరు వెళ్లేలా డిజైన్ చేశామని, చైనాలో త్రీ గార్జియస్ ప్రాజెక్టు ద్వారా మాత్రమే అంత ఎక్కువ వాటర్ డిశ్చార్జి అవుతోందని పేర్కొన్నారు. రాజకీయాల్లో ఉండ తగని వ్యక్తి రాజకీయాల్లోకి వస్తే ఇలాగే జరుగుతుందని మాజీ సీఎం జగన్‌పై సీఎం చంద్రబాబు తీవ్ర విమర్శలు గుప్పించారు. 'ఆయన రావడం తప్పు కాదు. క్షమించరాని నేరం. అప్పటి నా కష్టాన్ని బూడిదలో పోసిన పన్నీరు చేశారు. వైసీపీ ప్రభుత్వం రావడమే రివర్స్ టెండరింగ్ అన్నారు. అధికారంలోకి వచ్చిన ఐదు రోజుల్లోనే కాంట్రాక్టు ఏజెన్సీని మార్చేశారు. 2020 వరదల్లో డయాఫ్రం వాల్ 35 శాతం పాడయ్యింది. రూ.480 కోట్లతో అత్యవసరంగా నిర్మిస్తే దానిని అలా చేశారు' అని వివరించారు. పోలవరం ప్రాజెక్టు డయాఫ్రం వాల్ దెబ్బతిన్నదని సీఎం చంద్రబాబు వివరించారు. కొంతమేర కాపర్ డ్యాం కట్టకపోవడంతో వరద తాకిడికి డయాఫ్రం వాల్ దెబ్బతిందని వివరించారు. దెబ్బతిన్న దానికి సమాంతరంగా మరోటి నిర్మిస్తే రూ.447 కోట్లు వ్యయం అవుతుందని, మొత్తం అంతా కట్టాలంటే రూ.990 కోట్లు అవుతుందని చెప్పారు. రెండు కాపర్ డ్యామ్‌లను రూ.550 కోట్లతో నిర్మించారని పేర్కొన్నారు. రూ.2 వేల కోట్లు కాపర్ డ్యాం గ్యాప్ నిర్మాణానికి అవుతుందని, ఇప్పుడు ప్రాజెక్టు పూర్తి కావాలంటే 4 ఏళ్ల సమయం పడుతుందని చెబుతున్నారని తెలిపారు. కాపర్ డ్యాం సీపేజీలు ఉన్నాయి.. వరదలు వస్తే మరింత నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎంత నష్టం చేయాలో అంత నష్టం ప్రాజెక్టుకు చేకూర్చారని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. సాగునీటి ప్రాజెక్టుల కోసం ఏడాదికి సరాసరిన రూ.13,683 కోట్లు ఖర్చు చేశామని, పోలవరం ప్రాజెక్టులో ఎలాంటి రహస్యాలు లేవు.. కేస్ స్టడీగా అందరికీ తెలియాలి చంద్రబాబు వివరించారు. ప్రాజెక్టు పూర్తిగా అస్తవ్యస్తమైందని, ప్రాజెక్టు కొట్టుకుపోతే ఇక రివర్స్ టెండరింగ్ ఏమిటీ? అని చంద్రబాబు ప్రశ్నించారు. కాపర్ డ్యాం గ్యాప్‌లు నింపే సమయంలోనే కాంట్రాక్టర్‌ను మార్చేశారని, పోలవరం ప్రాజెక్టు గురించి ఏమీ తెలియకపోవడం అతని ఇజం, మూర్ఖత్వం అని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ సరిగ్గా అమలు చేయకుండా ప్రాజెక్టుని మరింత క్లిష్టంగా మార్చారని మండిపడ్డారు. మొత్తంగా పోలవరం ప్రాజెక్టుకి సంబంధించి చాలా సమస్యలు ఉన్నాయని, వాటన్నింటిని పరిష్కరించాల్సిన అవసరం ఉందని చంద్రబాబు స్పష్టం చేశారు. జగన్ రాజకీయాల్లో ఉండదగిన వ్యక్తి కాదని, అందుకే అతడికి ఈ పరిస్థితి వచ్చిందని సీఎం చంద్రబాబు అభిప్రాయపడ్డారు.

## ఇవిఎంలను ట్యాంపర్ చేసి చూపండి

మొదటిపేజీ తరువాయి..

చేశారు. ఈవీఎంలు హ్యాక్ చేయొచ్చన్న మస్క్ వ్యాఖ్యలపై పురందేశ్వరి స్పందించారు. ఎలాన్ మస్క్ ను ఎన్నికల సంఘం భారత్ కు ఆహ్వానించాలని.. ఈవీఎంల హ్యాకింగ్ నిరూపణకు మస్క్ కు అవకాశమివ్వాలని పురందేశ్వరి సూచించారు. ఈవీఎంలపై పరిశోధనలకు ఈసీ ఇప్పటికే చాలామందికి అవకాశం ఇచ్చిందని గుర్తు చేశారు. ఆ అవకాశం ఎన్నికల సంఘం ఇచ్చినా ఎవరూ హ్యాక్ చేయలేకపోయారని పురందేశ్వరి గుర్తు చేశారు. అంతకుముందు ఎలన్ మస్క్ ఓ ఎక్స్‌లో ఓ పోస్టు చేస్తూ.. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్లను నిషేధించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. వీటిని మనుషులు లేదా ఏఐ ద్వారా హ్యాకింగ్ చేయొచ్చని అన్నారు. దీనికి కౌంటర్ గానే పురందేశ్వరి తాజాగా ఎలన్ మస్క్‌కు ఛాలెంజ్ విసిరారు.

## వైసిపికి మాజీమంత్రి శిద్దా రాజీనామా

మొదటిపేజీ తరువాయి..

రాజీనామాలు మొదలయ్యాయి. ఇప్పటికే పలువురు సీనియర్లు, కీలక నేతలు, రాజీనామా చేసి బయటికి వచ్చేశారు. తాజాగా మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత శిద్దా రాఘవరావు పార్టీకి రాజీనామా చేసి.. తన రాజీనామా లేఖను అధినేత జగన్ మోహన్ రెడ్డికి పంపారు. వ్యక్తిగత కారణాల రీత్యా పార్టీ నుంచి తప్పుకుంటున్నట్లు శిద్దా ప్రకటన కూడా చేశారు. 2019 ఎన్నికల్లో ఒంగోలు ఎంపీగా పోటీచేసిన శిద్దా ఓడిపోయి.. వైసీపీ అధికారంలోకి రాగానే కండువా కప్పేసుకున్నారు. వైసీపీలో చేరాక పెద్దగా ప్రాధాన్యత కూడా ఏమీ లేకపోవడం ఆఖరికి ఎమ్మెల్యే టికెట్ కూడా రాకపోవడంతో ఇక పార్టీలో ఉన్నా ప్రయోజనమేమీ లేదని ఇలా రాజీనామా చేసినట్లుగా అనుచరులు చెప్పుకుంటున్నారు. మొన్నటి ఎన్నికలకు ముందు టీడీపీలోకి వచ్చి దర్శి టికెట్ కోసం ఈయన గట్టి ప్రయత్నాలే చేసినట్టుగా ఆలస్యంగా వెలుగుచూసింది. అయితే.. అప్పుడే వద్దన్న టీడీపీ పెద్దలు.. ఇప్పుడు అస్సలు పార్టీలోకి నో ఎంట్రీ అని తేల్చి చెప్పేశారు. సీఎం చంద్రబాబు, నారా లోకేష్‌ను కలిసి టీడీపీ కండువా కప్పుకోవడానికి శిద్దా ప్రయత్నాలు చేసినప్పటికీ ఎలాంటి మొహమాటం లేకుండా చేరికను అంగీకరించలేదు.

## 19న వైకాపా విస్తృతస్థాయి సమావేశం

మొదటిపేజీ తరువాయి..

క్యాంపు కార్యాలయంలో సమావేశం నిర్వహించనున్నారు. ఈ మేరకు పార్టీ ఎమ్మెల్యేలతో సహా ఇటీవల సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన అభ్యర్థులందరికీ ఇప్పటికే ఆహ్వానం పంపారు. నలుగురు ఎంపీలు మినహా పార్లమెంట్‌కు పోటీ చేసి ఓడిపోయిన అభ్యర్థులకు కూడా ఆహ్వానం పంపించారు. అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో ఘోర పరాజయం తర్వాత పార్టీ ఎమ్మెల్యేలు, ఓడిపోయిన అభ్యర్థులతో జగన్ అధికారికంగా సమావేశం కావడం ఇదే తొలిసారి. వారం రోజుల క్రితం శాసన మండలి సభ్యులతోనూ ఆయన సమావేశమై వారికి దిశానిర్దేశం చేసిన విషయం తెలిసిందే. అలాగే పార్టీ ఎమ్మెల్యేలు, ఓడిపోయిన అభ్యర్థులతోనూ సమావేశమై తదుపరి కార్యాచరణపై వారితో చర్చించనున్నారు. రాష్ట్రంలో కేవలం 11సీట్లకే పరిమితం కావడంపై సుదీర్ఘ చర్చలు జరగనున్నట్లు సమాచారం. ఓటమికి గల కారణాలపై చర్చించి, అధికార పార్టీని ఎలా ఎదుర్కోవాలో జగన్ వారికి దిశానిర్దేశర చేయనున్నట్లు తెలుస్తోంది. ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ నివాసం ఉంటున్న తాడేపల్లిలోని ఇంటి దగ్గర ప్రైవేట్ సెక్యూరిటీని ఏర్పాటు చేసుకున్నారు. హైదరాబాద్ లోటస్ పాండ్ లోని ఇంటి ఎదుట ఆక్రమణల తొలగింపు తర్వాత.. తాడేపల్లిలోని ఇంటి విషయంలో ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. సీఎం హోదాలో ఇప్పటి వరకు హైదరాబాద్ లోటస్ పాండ్ ఇంటికి సైతం ఏపీ సర్కార్ సెక్యూరిటీ ఇచ్చింది. అదే విధంగా తాడేపల్లిలోని తన క్యాంప్ ఆఫీసుగా ఉన్న ఇంటికి కూడా ప్రభుత్వ సెక్యూరిటీ ఉండేది. జగన్ ఓడిపోయిన తర్వాత.. ఆ సెక్యూరిటీని తగ్గించింది. జగన్ ఇప్పుడు కేవలం ఎమ్మెల్యే మాత్రమే కావటం.. ప్రతిపక్ష హోదా కూడా లేకపోవటంతో.. నిబంధనల ప్రకారం ఎమ్మెల్యేకు ఉండాల్సిన భద్రతను మాత్రమే ఇస్తుంది ఏపీలోని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం. ఈ క్రమంలోనే తాడేపల్లిలోని ఇంటి దగ్గర భద్రత కోసం ప్రైవేట్ ఏజెన్సీకి చెందిన 30 మంది సెక్యూరిటీ గార్డులను నియమించుకున్నట్లు సమాచారం. ఈ మేరకు 2024, జూన్ 17వ తేదీ ఉదయం.. ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది.. తాడేపల్లిలోని జగన్ ఇంట్లోకి వెళుతున్న వీడియో వైరల్ అయ్యింది. ఈ విషయాన్ని జాతీయ పత్రిక ప్రతినిధి ఎక్స్ లో పోస్టు చేయటంతో వెలుగులోకి వచ్చింది.ఇప్పటికే విజయవాడ తాడేపల్లిలోని జగన్ ఇంటి ఎదుట ఉన్న రోడ్డుపై రాకపోకలను పునరుద్ధరించటం జరిగింది. అదే విధంగా సీఎంగా ఉన్నప్పుడు ఉన్న సెక్యూరిటీని తగ్గించటం జరిగింది.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# మోడల్ స్కూల్ రోడ్డుకు మోక్షం

పట్టించుకోని గత పాలకులు
మాజీ ఎమ్మెల్యే బుర్రా ను వేడుకున్నా
పట్టించుకోని పరిస్థితి
ప్రమాణస్వీకారానికి ముందే స్పందించిన ఎమ్మెల్యే ఉగ్ర



# వైసీపీ పాలనతో 20 ఏళ్లు వెనుకబడ్డ ఉమ్మడి ప్రకాశం జిల్లా

విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

(షణ్ముఖ వెలుగు, అద్దంకి, జూన్ 17)

అద్దంకి నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో వరుసగా 5వ సారి విజయదుందుభి మోగించిన గొట్టిపాటి రవికుమార్ ముప్పవరం తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో సోమవారం పార్టీ శ్రేణులు,కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ మంత్రికి నియోజకవర్గ నలుమూలల నుంచి కార్యకర్తలు, నాయకులు అభినందనలు తెలిపారు. విద్యుత్ శాఖ ఉద్యోగులు పలువురు మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గడిచిన ఐదేళ్లు



వైసీపీ పరిపాలనలో ఉమ్మడి ప్రకాశంజిల్లా అభివృద్ధికి నోచుకోలేక పోయిందని, గుండ్లకమ్మ జలాశయానికి గేట్లు నిర్మించకుండా (తరువాయి 4లో...)

# వైసీపీకి షాక్

మాజీ మంత్రి శిద్ధా రాఘవరావు వైసీపీకి రాజీనామా
రాజీనామా లేఖను మాజీ సిఎం జగన్‌కు పంపిన వైనం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 17)

వైసీపీకి ప్రకాశం జిల్లాలో షాక్ తగిలింది. మాజీ మంత్రి శిద్ధా రాఘవరావు తన వ్యక్తిగత కారణాలతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి లేఖ పంపినట్లు ఆయన సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. గత టీడీపీ ప్రభుత్వంలో 5 సంవత్సరాల పాటు మంత్రిగా కొనసాగిన శిద్ధా రాఘవరావు 2019 ఎన్నికల్లో టీడీపీ ఎంపిగా ఓటమి పాలయ్యారు. అనంతరం జరిగిన పరిణామాల్లో ఆయన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. 2024లో జరిగిన ఎన్నికల్లో ఆయన అటు ఎమ్మెల్యే, ఇటు ఎంపిగా ఎక్కడ నుంచి పోటీ చేయలేదు. జరిగిన ఎన్నికల్లో వైసీపీ ఘోరంగా ఓటమి పాలయ్యింది. టీడీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. సోమవారం ఆయన వైసీపీకి రాజీనామా చేయడంతో ఆయన టీడీపీ లో చేరడం ఖాయమని ఆయన అభిమానులు చెబుతున్నారు. అయితే త్వరలోనే ఆయన రాజకీయ భవిష్యత్ ప్రణాళిక తెలియజేయనున్నట్లు తెలుస్తోంది.

# త్వరలోనే మార్కాపురం ప్రత్యేక జిల్లా తథ్యం

- జగన్ మోహన్‌రెడ్డికి అధికారం ఇస్తే రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారు
- కూటమి శ్రేణుల విజయం చారిత్రాత్మకం
- ఇదే ఒరవడి 2029 ఎన్నికల్లోనూ జరుగుతుంది
- ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి జోస్యం
- ఎంపీ మాగుంటకు ఘన స్వాగతం పలికిన
- ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తనయుడు విగ్నేష్‌రెడ్డి
- కార్యక్రమంలో భారీగా పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు, అభిమానులు



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జూన్ 17)

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం మార్కాపురం ప్రత్యేక జిల్లా త్వరలోనే సాధ్యమవుతుందని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డి అన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఒంగోలు పార్లమెంటు సభ్యునిగా ఘనవిజయం సాధించిన మాగుంట శ్రీనివాసరెడ్డి మొదటిసారిగా సోమవారం మార్కాపురం పట్టణంలో పర్యటించారు. ఈ సందర్భంగా మొదటిగా పట్టణంలోని మార్కెట్ యార్డ్ వై జంక్షన్ కూడలి వద్ద యువ నాయకుడు, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తనయుడు కందుల విగ్నేష్‌రెడ్డి, సోదరుడు కందుల రామిరెడ్డిలు బొకేలు అందజేసి ఘన స్వాగతం పలికారు. తదనంతరం జవహర్ నగర్‌లోని మాగుంట కార్యాలయం వరకు టిడిపి శ్రేణులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కార్యాలయంలో ఎంపీ మాగుంట కేక్ కట్ చేసి శ్రేణులకు పంచి పెట్టారు. అనంతరం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాగుంట మాట్లాడుతూ వెలిగొండ ప్రాజెక్టు హెడ్ రెగ్యులేటర్ ప్రాంతాన్ని మార్కాపురం జిల్లాలో కలిసేలా ప్రయత్నిస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కూటమి శ్రేణులు విజయం చారిత్రాత్మకమని మాగుంట కొనియాడారు. తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తేవడానికి ప్రజలు తహతహలాడారన్నారు. దృఢమైన దీక్షతో అన్ని వర్గాల ప్రజలు కలిసితో ఓటు వేశారని ఎంపీ సంతోషం వ్యక్తం చేశారు. ఇదే ఒరవడి 2029 ఎన్నికల్లోనూ జరుగుతుందని జోస్యం చెప్పారు. గత ఐదేళ్లు జగన్ మోహన్ రెడ్డికి (తరువాయి 4లో...)

# ఒంగోలులో త్వరలో అన్న క్యాంటీన్‌లు

పేదలకు ఆహారం అందించే ఏర్పాట్లు
పేదోడు కడుపు నింపేది టీడీపీనే
త్వరలో రూ.5కే అన్న క్యాంటీన్ ద్వారా పేదోడికి అన్నం
ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 17)

అబ్బూరి వెంకట్రావు ఆధ్వర్యంలో ఒంగోలులోని నాలుగు అన్న క్యాంటీన్‌ల వద్ద సోమవారం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదానం కార్యక్రమాలను ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్‌లు ప్రారంభించారు. కార్యక్రమానికి ముందుగా స్థానిక ట్రంకు రోడ్డులోని శ్రీకృష్ణుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కర్నూల్ రోడ్డులోని అన్న క్యాంటీన్ వద్ద, కూరగాయల మార్కెట్‌లోని అన్న క్యాంటీన్ వద్ద, కొత్తపట్నం బస్టాండ్ వద్ద గల అన్న క్యాంటీన్ వద్ద, కలెక్టర్ కార్యాలయం సమీపంలోని అన్న క్యాంటీల వద్ద దామచర్ల సతీమణి నాగసత్యలత, దామచర్ల జనార్ధన్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా దామచర్ల (తరువాయి 4లో...)

# చింతలపాలెం జగనన్న కాలనీకి తాగునీటి కష్టాలు తీరేనా?

అలంకార ప్రాయంగా ఓవర్‌హెడ్ ట్యాంక్ ?
మౌలిక వసతుల కల్పించకుండా
పేదల గృహ నిర్మాణ సముదాయాలు ఎందు కోసం ?



(షణ్ముఖ వెలుగు, జరుగుమల్లి, జూన్ 17)

పేద ప్రజలకు నీడ ఇస్తా అన్న నినాదంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో నిర్మాణాలు చేపట్టిన జగనన్న కాలనీలు మౌలిక సదుపాయాల కల్పన కి నోచుకోవడం లేదు. ప్రజలను ఓటు బ్యాంక్‌గా చూసిన గత పాలకులు ప్రచార ఆర్భాటం లో చూపిన చొరవ జగనన్న కాలనీల లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి చర్యలు తీసుకోలేదు. కొండపి నియోజకవర్గం జరుగుమల్లి మండలం చింతల పాలెం జగనన్న కాలనీలో లబ్ది దారులు వారి స్థాయిలో గృహాలు నిర్మించుకొన్నారు. ఈ కాలనీ ప్రజలకు ప్రధాన జీవనాధారం రక్షిత మంచినీరు. కాసుల కోసం, ప్రచారం కోసం జగనన్న కాలనీ లో రక్షిత మంచినీటి పథకం ఓవర్ హెడ్ టాంక్ నిర్మాణం పూర్తి చేశారే (తరువాయి 4లో...)

# ఏఎన్ఎం విజయను పరామర్శించిన రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి, జిల్లా అధ్యక్షులు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూన్ 17)

ఆశా వర్కర్ వేధింపులు తాళలేక ఆత్మహత్యా యత్నం చేసుకున్న ఏఎన్ఎం విజయ వ్యవహారం షణ్ముఖ వెలుగు దినపత్రికలో ఆదివారం "రాజకీయ అండతో రెచ్చిపోయిన ఆశా వర్కర్" శీర్షికన కథనం ప్రచురితమైంది. ఈ కథనాన్ని చూసిన రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి ఇజ్రాయిల్, జిల్లా అధ్యక్షులు బ్రహ్మానందం, ట్రెజరర్ రవికుమార్ లు, అసోసియేషన్ (తరువాయి

# త్వరలోనే మార్కాపురం ప్రత్యేక జిల్లా తథ్యం







అధికారం ఇస్తే రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారన్నారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డి, యువ నాయకులు కందుల విగ్నేష్‌రెడ్డి, కందుల రోహిత్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వక్కలగడ్డ మల్లికార్జున, మార్కాపురం పట్టణ అధ్యక్షులు షేక్ మౌలాలి, మార్కాపురం మండల కన్వీనర్ రామాంజనేయులురెడ్డి, కౌన్సిలర్లు నాలి కొండయ్య, వెంకటేశ్వర్‌రెడ్డి, నాయకులు మొద్దు వెంకట్‌రెడ్డి, పరమేశ్వర్‌రెడ్డి, శివ యాదవ్, మస్తాన్, కొప్పు శ్రీనివాసులు, తాళ్లపల్లి సత్యనారాయణ, పట్టణ తెలుగుదేశం నాయకులు, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ రోడ్డుకు మోక్షం

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జూన్ 17)

కనిగిరి మోడల్ స్కూల్‌కు సరైన రోడ్డు లేదు. పట్టణానికి దూరంగా ఉండే ఈ మోడల్ స్కూల్‌కు వెళ్ళాలంటే అవస్థలు తప్పవు. వర్షాకాలంలో పాఠశాలకు వెళ్లాలంటే విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నరకం చూసేవారు. అడుగు తీసి అడుగు వేయలేని పరిస్థితి. మోడల్ స్కూల్‌కు రోడ్డు వేయాలంటూ విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యా కమిటీ ఛైర్మన్ అప్పటి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్‌ను పలుమార్లు కోరారు. ఆఖరికి విద్యార్థులు, ఉపాధ్యాయులు మాజీ ఎమ్మెల్యే బుర్రా నివాసానికి వెళ్ళి రోడ్డు వేయండి సారు అంటూ వేడుకున్నారు. కానీ వారి మొర బుర్రా ఆలకించలేదు. ప్రమాణస్వీకారం చేయక



ముందే నూతన ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర సోమవారం మోడల్ స్కూల్ రోడ్డును పరిశీలించి యుద్ధ ప్రాతిపదికన మెటల్ రోడ్డు నిర్మాణానికి ఆర్అండ్‌బి అధికారులను ఆదేశించారు. ముందస్తుగా రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభించి ఈ వర్షా కాలంలో ఏ విద్యార్థి అసౌకర్యానికి గురి కాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. మోడల్ స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు వారి తల్లిదండ్రులు ఎమ్మెల్యే ఉగ్రను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పాఠశాల ఎస్ఎంసి ఛైర్మన్ గోపిశెట్టి బాల చెన్నారావు, కనిగిరి పట్టణ టిడిపి అధ్యక్షులు తమ్మినేని శ్రీనివాసరెడ్డి, తెలుగు యువత అధ్యక్షులు షేక్ ఫిరోజ్, నాయకులు తమ్మినేని వెంకట్‌రెడ్డి, షేక్ అహ్మద్, షేక్ బారాయిమామ్, తమ్మినేని సురేంద్ర, శ్రీను, కొండలు, నాగ, ఆర్అండ్‌బి ఏఈ ఫిరోజ్, తదితరులు ఉన్నారు.

## వైసీపీ పాలనతో 20 ఏళ్లు వెనుకబడ్డ ఉమ్మడి ప్రకాశం జిల్లా

లక్షలాది ఎకరాలకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందకుండా ముఖ్యంగా 2వేల జాలర్ల కుటుంబాలు వీధిన పడ్డాయని తెలిపారు. జిల్లాలో ఉన్న వెలిగొండ, యర్రం చిన్న పోలిరెడ్డి, భవనాసి రిజర్వాయర్ పనులను త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. ట్రూ అప్,సర్ చార్జీ, ఫిక్సిడ్ చార్జీల పేరిట గత ప్రభుత్వం 9సార్లు సామాన్యుడిపై మోయలేని భారం మోపి విద్యుత్ రంగాన్ని నాశనం చేసి రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో రైతులు విద్యుత్ కోసం సబ్ స్టేషన్లు ముట్టడించి రోడ్లపై ధర్నాలు చేశారని కానీ, ఇప్పుడు మన ప్రభుత్వంలో అలాంటి పరిస్థితులు తలెత్తకుండా చర్యలు చేపడతామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని స్వర్ణయుగం కానుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు.

## చింతలపాలెం జగనన్న కాలనీకి తాగునీటి కష్టాలు తీరేనా?

గానీ కాలని నివాసులకు ప్రాథమిక అవసరం అయిన రక్షిత మంచి నీటి విడుదలను అధికారులు మరిచారు. ప్రభుత్వ పథకాలు క్షేత్ర స్థాయి లో ప్రజలకు ఉపయోగ పడకుండా చింతల పాలెం జగనన్న కాలనీ తాగునీటి వ్యవస్థ నిదర్శనంగా ఉంది. లక్షలు ఖర్చు చేసి ఓవర్ హెడ్ టాంక్ నిర్మాణం పూర్తి చేసిన అధికారులు కాలని వాసుల దాహార్తిని మరిచారు. వేసవి తీవ్రత దృష్ట్యా కాలని లో తాగునీటి కష్టాలు చెప్పనలవి కాకుండా ఉన్నాయి. ఇప్పటి కైన అధికారులు స్పందించి జగనన్న కాలని కి తాగునీటి సరఫరా చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



## ఒంగోలులో త్వరలో అన్న క్యాంటీన్‌లు







మాట్లాడుతూ ఎన్నికల హామీలలో భాగంగా కేవలం ఐదు రూపాయలకే పేదవాడికి అన్నం దక్కేలా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణం స్వీకారం చేసిన వెంటనే సంతకం చేశారన్నారు. 2014 నుంచి 2019 వరకు పేదవాడికి అన్నానికి ఇబ్బంది లేకుండా చంద్రబాబు నాయుడు అన్న క్యాంటీన్లను ప్రారంభిస్తే 2019లో అధికారంలోకి వచ్చిన జగన్ కక్ష పూరితంగా అన్నా క్యాంటీన్‌లను తొలగించి పేదోడి కడుపు కొట్టారన్నారు. గత ఎన్నికల్లో పెత్తందారులకు, పేదలకు మధ్య జరుగుతున్న యుద్ధం అంటూ ప్రచారాన్ని నిర్వహించిన జగన్‌కు పేదలు ఓటు అన్న ఆయుధంతో తగిన బుద్ధి చెప్పి ఇంటికి పంపారన్నారు. పేదలకు ఇచ్చిన హామీల్లో భాగంగా ఒంగోలులో త్వరలో 4 సెంటర్లలో అన్న క్యాంటీన్ల ద్వారా రూ. 5కే ఆహారం అందిస్తామని హామీ ఇచ్చారు. జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ రియాజ్ మాట్లాడుతూ పేదల పక్షాన ఎల్లప్పుడూ నిలిచేది తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీ లేనని, ప్రజలు గుర్తించి తమకు అధికారం కట్ట పెట్టారన్నారు. రానున్న కాలంలో ఒంగోలు నియోజకవర్గంలో దామచర్ల జనార్దన్ రావు,రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్‌ల ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి బాటలో పయనిస్తుందని ఆకాంక్షించారు. అన్నదానం కార్యక్రమం నిర్వహించిన అబ్బూరి ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మస్తానమ్మ, మాజీ మున్సిపల్ చైర్మన్ మంత్రి శ్రీనివాసరావు, దమ్మాలపాటి పాపారావు కొండయ్య నాయుడు, కాకర్ల వెంకట సుబ్బారావు, ఎం త్రివేణి నామినేని రాఘవ వాయల మల్లికార్జునరావు, బండారు మదన్, పాలపర్తి లక్ష్మీనారాయణ, ఆర్ల వెంకటరత్నం, పెద్ది శెట్టి వరలక్ష్మి, బోను దుర్గ, కొక్కిలి గడ్డ లక్ష్మి, తెలుగుదేశం పార్టీ, జనసేనా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏఎన్ఎం విజయను పరామర్శించిన రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి, జిల్లా అధ్యక్షులు




వెలుగు

రాజకీయ అండతో రెచ్చిపోయిన ఆశా వర్కర్

తనను ఎవరూ ఏమీ చేయలేరంటున్న ఆశా వర్కర్
మానసిక వేధింపులు తాళలేక
ఏఎన్ఎం విజయ ఆత్మహత్యాయత్నం
రెండేళ్లుగా వేధింపులు
కుటుంబానికన్నా వృత్తికే ప్రాధాన్యతనిచ్చిన వైనం
వేధింపులు తెలిసినా పట్టించుకోని స్థానిక ప్రభుత్వ వైద్యాధికారులు
ఆత్మహత్య చేసుకున్నా అటువైపు కన్నెత్తి చూడని ప్రభుత్వ వైద్యులు
తోడుగా నిలిచిన స్థానిక ఏఎన్ఎం, సూపర్ వైజర్

www.shanmukhavelugu.com
16 Jun 2024 - Page 3

జిల్లా అధ్యక్షురాలు శారా సోమవారం పొదిలిలోని విజయ నివాసానికి చేరుకుని ఆమెను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 18 సంవత్సరాలుగా ఏఎన్ం గా విధులు నిర్వర్తిస్తున్న ఎంతో మంది ఉన్నతాధికారుల నుంచి సుమారు 13 ఉత్తమ అవార్డులు అందుకున్న విజయకు ఇలాంటి పరిస్థితి రావడం దారుణమన్నారు. ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన విషయం తెలిసినా స్థానిక ప్రభుత్వ వైద్యులు పత్రికలో కథనం వచ్చే వరకు తమ బాధ్యతగా పరామర్శించకపోవడం దారుణమన్నారు. ఎస్టీ, ఎస్టీ ఉద్యోగులంటే అంత చులకన భావం ఎందుకో అని వారు ప్రశ్నించారు. ఈ ఘటన విషయాన్ని తాము రాష్ట్ర మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, స్టేట్ కమిషన్ దృష్టికి తీసుకెళతామన్నారు. ముందుగా ఈ వ్యవహారం పై జిల్లా వైద్యాధికారి ద్వారా విచారణ చేయించేందుకు కృషి చేస్తామన్నారు. మరో మారు ఇలాంటి ఘటనలు జరగకుండా తగిన చర్యలు చేపట్టాలని తాము అధికారులను కోరుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు ఎన్ రాణి, తదితరులు పాల్గొన్నారు.

## రంగనాథ స్వామి ఆలయాన్ని సందర్శించిన మంత్రులు నారాయణ, ఆనం, ఎంపీ వేమిరెడ్డి









**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జూన్ 17)**

నెల్లూరు నగరంలోని శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి ఆలయాన్ని పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, రాష్ట్ర మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణలు సందర్శించారు. ఎంపీ, మంత్రులకు మంగళ వాయిద్యాలు, పూర్ణకుంభంతో ఆలయ అర్చకులు, ఈవో శ్రీనివాసులు రెడ్డి, శ్రీ తల్పగిరి ఘన స్వాగతం పలికారు. రంగనాథ స్వామి వారిని దర్శించుకున్న మంత్రులు ఆలయంలోని అలంకార మండపంలో ఎంపీ, మంత్రులకు అర్చక స్వాములు వేద ఆశీర్వచనాలు అందజేశారు.

## ముస్లిం సమాజానికి సేవ చేసి రుణం తీర్చుకుంటా

### ఈద్గా ప్రార్థనలతో ఎమ్మెల్యేగా అధికారిక పర్యటనలు ప్రారంభం



**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, జూన్ 17)**

పుట్టి పెరిగిన గడ్డపై తనకెంతో గౌరవం ఉందని ముస్లిం సమాజానికి సేవ చేసి రుణం తీర్చుకుంటానని మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. సోమవారం బక్రీద్ పర్వదినం సందర్భంగా ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత తన తొలి పర్యటనను త్యాగానికి ప్రతీక అయిన బక్రీద్ పర్వదినం రోజున ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలతో ప్రారంభించి ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని ఆకాంక్షించారు. ముస్లిం సమాజ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. జమ్మలమడక మరియు మాచర్ల పట్టణంలోని రింగురోడ్డు సెంటర్లో గల మసీదు స్థల సమస్యను ముస్లిం సహోదరులు అడగగా రెండు సమస్యలకు త్వరలోనే పరిష్కారం చూపుతా అన్నారు ఏ సమస్యలు ఉన్న తన ఇంటి తలుపు తట్టవచ్చన్నారు. అనంతరం ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకొని బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఘనంగా శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణం









**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూన్ 17)**

పొదిలి పట్టణంలోని శ్రావణి ఎస్టేట్స్ నందు గల శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా కళ్యాణ ఉభయదాతలు వరికుంట్ల అనిల్ కుమార్ లక్ష్మీ సురేఖ దంపతులు సోమవారం ఉదయం ఘనంగా స్వామి వారి కళ్యాణం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి కళ్యాణ అక్షతలు, తీర్థ ప్రసాదాలు భక్తులకు అందజేశారు. తదుపరి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ పూజా కార్యక్రమాలను దేవస్థాన ప్రధాన అర్చకులు దీవి శ్రీకాంత్ భట్టర్, ప్రధాన సలహాదారులు నారాయణం వేంకట మురళీ కృష్ణమాచార్యులు, దేవస్థాన సహాయ అర్చకులు వై రుషి కేశవాచార్యులు స్వయంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ సభ్యులు యక్కలి శేషగిరిరావు, శ్రావణి వెంకటేశ్వర్లు, వెలిశెట్టి వెంకట నారాయణ, శనగపల్లి నాగేశ్వరరావు, మేడా నరసింహారావు తదితరులు సతీసమేతంగా పాల్గొన్నారు.

# జీఓ నెం 117ను రద్దు చేసి విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలి



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 17)**

జీఓ నెం 117ను రద్దు చేసి విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని బిటిఏ జిల్లా అధ్యక్షులు దద్దాల శ్రీనివాసులు కోరారు. సోమవారం సాయంత్రం బీటీఏ జిల్లా కార్యాలయంలో కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షుడు దద్దాల శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిఓ నెం 117 వలన పాఠశాల వ్యవస్థ అస్తవ్యస్థంగా మారిందని, 117 జిఓను రద్దు చేసి అస్తవ్యస్థంగా ఉన్న విద్యా వ్యవస్థను నూతన ప్రభుత్వం గాడిన పెట్టాలన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టేటి రమేష్ మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం మెగా డీఎస్సీ ప్రకటించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలియజేస్తూ, గత ప్రభుత్వం కొన్ని అనవ సరమైన కార్యక్రమాలు తీసుకురావడం వలన బోధన కుంటుపడిందని తెలిపారు. బోధనను మెరుగు పరచడానికి ప్రభుత్వం చొరవ చూపాలని తెలిపారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు పర్రె వెంకటరావు మాట్లాడుతూ చాలాకాలం నుంచి పెండింగ్‌లో ఉన్న 11వ పీఆర్సీ, డీఏ బకాయిలు వెంటనే చెల్లించాలని, ఐఆర్ ప్రకటించి, 12వ పీఆర్సీ వెంటనే ప్రకటించాలని కోరారు. ప్రకాశం జిల్లా ఇన్‌చార్జి రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు కల్లగుంట మోహన్ రావు మాట్లాడుతూ ప్రభుత్వం ఆంగ్ల మాధ్యమాన్ని బలోపేతం చేయడానికి కృషి చేయాలన్నారు. జిల్లా నాయకులు రాష్ట్ర నాయకుల సహకారంతో జిల్లాలో శాఖలు లేని మండలాల్లో శాఖలు ఏర్పాటు చేయాలని తెలిపారు. రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి డి.మాల్యాద్రి మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభం నుంచి ప్రతి మండలంలో బీటీఏ మెంబర్షిప్ ప్రారంభించి సంఘాన్ని బలోపేతం చేయడానికి కృషి చేయాలని సూచించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్చూరి మాదవ మాట్లాడుతూ ఉపాధ్యాయులపై పెను భారంగా ఉన్న యాప్‌ల భారం తగ్గించి ఉపాధ్యాయుల భోదన పై దృష్టి పెట్టేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశానికి రాష్ట్ర నాయకులు పి సువర్ణ బాబు, పి జాలరామయ్య, యం వెలిగొండయ్య, కోటేశ్వరరావు, జి రంగారావు, కృష్ణమూర్తి, పి కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# తొండా సురేష్ మృతి పార్టీకి తీరని లోటు

### ఆయన కుటుంబానికి అండగా ఉంటాం ఎంపీ మద్దెల గురుమూర్తి, సమన్వయ కర్త నూకతోటి రాజేష్



**(షణ్ముఖ వెలుగు, వరదయపాలెం, జూన్ 17)**

ఆదరణ కూడిక (కర్మక్రియల) కార్యక్రమంకు ఎంపీ మద్దెల గురుమూర్తి, సమన్వయ కర్త నూకతోటి రాజేష్ హాజరయ్యారు. వరదయ్యపాళ్యం మండలం రాచర్ల గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు తొండా సురేష్ అకస్మిక మరణం పార్టీకి తీరని లోటని ఆయన మరణం బాధాకరమని తిరుపతి ఎంపీ మద్దెల గురుమూర్తి, సత్యవేడు నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ సమన్వయకర్త నూకతోటి రాజేష్‌లు అన్నారు. ఆదివారం రాచర్లలోని సురేష్ స్వగృహం నందు జరిగిన ఆదరణ కూడికకు కార్యక్రమానికి వారు హాజరై సురేష్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్బంగా సురేష్ కుటుంబసభ్యులను పరామర్శించారు. ధర్యంగా వుండాలని పార్టీ , మేము అండగా వుంటామని సురేష్ సతీమణి, వారి పిల్లలకుఎంపీ గురుమూర్తి,రాజేష్ లు ధైర్యం చెప్తూ భరోసా కల్పించారు. వారి వెంట వుమ్మడి చిత్తూరు జిల్లా కార్మిక విభాగం మాజీ అధ్యక్షుడు బీరేంద్రవర్మ, సీనియర్ నాయకుడు బానుప్రకాష్ రెడ్డి, సూరజ్ ఆనంద్,మండల కన్వీనర్ దయాకర్ రెడ్డి, పార్టీ నేతలు చిలమత్తూరు భాస్కర్ రెడ్డి, చిన్న, బంధిల సురేష్,ప్రభాకర్, దుడ్డు వేణు, వినోద్ యాదవ్, శివా యాదవ్ ,శోభన్ యాదవ్, మాధవయ్య,మహేంద్ర,మునస్వామి యాదవ్, రాధాక్రిష్ణ, తిరుపాల్, స్థానిక నాయకులు భూషణం, రమేష్, గిరిప్రసాద్,ప్రతాప్, ప్రశాంత్, శ్యామ్ తదితరులు ఉన్నారు.

# బ్రెయిన్ ట్యూమర్ వ్యాధితో పోరాడుతున్న చిన్నారికి సూర్య శ్రీ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సాయం



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 17)**

బ్రెయిన్ ట్యూమర్ వ్యాధితో పోరాడుతున్న చిన్నారికి సూర్య శ్రీ చారిటబుల్ ట్రస్ట్ వారు రూ.66,000 ఆర్థిక సహాయం అందించారు. వివరాలు..బాపట్ల జిల్లా, పెద్దమట్లపూడి గ్రామానికి చెందిన ఎల్వీ బాలకృష్ణ ఒక చిన్న చిరుద్యోగి. తన కూతురు జాహ్నవి ప్రమాదకరమైన బ్రెయిన్ ట్యూమర్ వ్యాధితో పోరాడుతుంది. తన కూతురికి వచ్చిన వ్యాధిని నయం చేసుకోవడానికి తన దగ్గర ఉన్న డబ్బులు సరిపోక, ఇంటిని సైతం అమ్ముకుని హాస్పిటల్ ఖర్చులకు 30 లక్షల పైగా ఖర్చు పెట్టారు. అయినా ఇంకా వ్యాధి నయం కాక డబ్బులు లేక దీనస్థితిలో ఉండి ఒంగోలులోని మన సూర్య శ్రీ చారిటబుల్ ట్రస్ట్ గురించి తెలుసుకుని ఒంగోలులోని సూర్యశ్రీ ట్రస్ట్ దగ్గరికి సహాయార్థం కోసం వచ్చారు. జాహ్నవికి మందుల ఖర్చులు నిమిత్తం సహాయం చేయడానికి స్పందించి వెంటనే ప్రవాస భారతీయులు శ్రీకాంత్ చౌదరి, రూ.25,000, మండవ గీత మిత్రులు రూ.41,000 ఆర్థిక సహాయంతో మొత్తం రూ.66,000ను సూర్యశ్రీ చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు మండవ మురళీకృష్ణ చేతుల మీదుగా అందజేసినట్లుగా, సహాయం చేయడంలో మన ట్రస్ట్ ఎప్పుడూ ముందుంటుందని ట్రస్ట్ చైర్మన్ సయ్యద్ షహనాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సెక్రటరీ ఎస్కే సర్దార్ భాష, కోసూరి శ్రీదేవి, జనసేన శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# వైష్ణవి పుట్టినరోజు అన్నార్తులకు అన్నదానం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 17)
సమాజంలో ధనవంతులు దాతృత్వంతో పేదలను ఆదుకోవాలని సాటి వారికి సహాయపడే మానవీయత విలసిల్లిన నాడే మెరుగైన సమాజం ఏర్పడుతుందని ప్రముఖ పారిశ్రామికవేత్త మండవ మురళీకృష్ణ అన్నారు. సోమవారం డోంత శ్రీనివాస్ వనజ దంపతుల కుమార్తె వైష్ణవి జన్మదినోత్సవం సందర్భంగా ఒంగోలు సంతపేటలోని శివం శరణాలయంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివం శరణాలయంకు బియ్యం బస్తాలు, నూనె, కందిపప్పు తదితర నిత్యావసర వస్తువులు, వైష్ణవి పుట్టినరోజు సందర్భంగా శివం శరణాలయంకు అందజేశారు. ఒంగోలు

## పేదలకు ఆర్థిక సాయం

కబాడీపాలెం చెందిన కనమోలు శారద వైద్య ఖర్చులకు పదివేల రూపాయలు వైష్ణవి తండ్రి శ్రీనివాస రావు ఏజే సొల్యూషన్ ప్రియా మేడం 5వేలు మొత్తం 15వేల రూపాయలు అందజేశారు. వంటకాలనీకి చెందిన అంజమ్మ కుమార్తె మందులకు మరో మూడు వేలు శ్రీనివాస్ అందించి మానవత్వం చాటారు. శివం శరణాలయం వద్ద వృద్ధులకు పేదలకు అన్నదానం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ పుట్టిన రోజున ఆడంబరాలకు పోకుండా ఇలా సమాజ సేవ చేయడం ఆదర్శనీయమన్నారు. ఆకలిగొన్న వారికి పట్టెడన్నం పెట్టి వారి కళ్ళల్లో ఆనందం చూడటం ఎనలేని సంతోషాన్ని కలిగిస్తోందన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ సేవే పరమావధిగా జీవించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో శివం ఫౌండేషన్ చైర్మన్ గొల్లపూడి శ్రీహరి, కోసూరి శ్రీదేవి, మండవ సుబ్బారావు చౌదరి, చిక్కాల కిరణ్ కుమార్, వడ్డేంపూడి సుజాత, గాయని నాగేశ్వరమ్మ, కొల్ల మధు, రాయపాటి జగదీష్, లాయర్ సురేష్, వైష్ణవి కుటుంబ సభ్యులు ఈ సేవా కార్యక్రమం లో పాల్గొన్నారు. అనంతరం శివం సంచార వాహనం ద్వారా ఒంగోలు నగరంలోని అనాథలకు యాచకులకు 300 మందికి పౌష్టిక ఆహారంతో కూడిన భోజనం పంపిణీ చేశారు.

## ఒంగోలు చేరిన అమరావతి రైతుల పాదయాత్ర శుభాకాంక్షలు తెలిపిన మాగుంట





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 17)
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమరావతే ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా ప్రకటించిన సందర్భంగా రాజధాని అమరావతి గ్రామమైన వెంకటపాలెం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నుంచి తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి మొక్కు తీర్చుకోవడానికి కాలినడకన బయలుదేరిన 14 మంది బృందాన్ని ఒంగోలులోని విష్ణు ప్రియ ఫంక్షన్ హాల్‌లో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ యాత్రలో అమరావతి రైతులు ఆలపాటి బాలచంద్రరావు, చేరెడ్డి జనార్ధనరావు, ముప్పవరపు వెంకటేశ్వరరావు, వెల్లంకి కృష్ణమోహన్, తల్లం శేఖర్ , జొన్నలగడ్డ భాస్కరరావు, పువ్వాడ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## మంత్రి గొట్టిపాటిని కలిసిన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థాన ఈఓ





(షణ్ముఖ వెలుగు, అద్దంకి, జూన్ 17)
విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థాన ఈఓ, వేద పండితులు మర్యాదపూర్వకంగా కలిసారు. అనంతరం ఆయనకు స్వామి వారి ఆశీర్వాదాలు అందించారు.

## సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ కలిసిన రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు పచ్చవ మాధవ నాయుడు



(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జి, జూన్ 17)
సూళ్లూరుపేట ఎమ్మెల్యేగా అత్యధిక మెజారిటీతో గెలుపొందిన నెలవల విజయశ్రీని రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు పచ్చవ మాధవ నాయుడు తన స్నేహితులు, సన్నిహితులు, అనుచరులతో కలిసి వారి స్వగృహం నందు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు, వాకిచర్ల రమేష్, సురేష్ నాయుడు, సురేష్ రెడ్డి , ప్రవీణ్ , వినయ్ , 8 వ వార్డ్ కౌన్సిలర్ వెంకట స్వామి, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, మాధవ నాయుడు అభిమానులు పాల్గొన్నారు.

# అధైర్య పడొద్దు అండగా ఉంటా

### ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తా
### టీడీపీ వై పాలెం ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు



(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, జూన్ 17)
వైసీపీ గుంట నక్కలు రెచ్చగొట్టే మాటలను నమ్మొద్దు, నియోజకవర్గాన్ని కలసికట్టుగా అభివృద్ధి చేసుకుందామని కార్యకర్తలకు గూడూరి ఎరిక్షన్ బాబు పిలుపునిచ్చారు. సోమవారం పెద్దారవీడు మండలం దేవరాజుగట్టు గ్రామంలో టిడిపి కూటమి శ్రేణులతో యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కార్యకర్తలతో మాట్లాడుతూ కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తకు తోడుగా ఉంటానని, ప్రతి కార్యకర్తకు న్యాయం చేకూర్ ఇస్తానని తెలిపారు. ఓటమి చెందామని కార్యకర్తలు అధైర్యపడొద్దని యర్రగొండపాలెం నియోజకవర్గ ప్రజల కోసమే పని చేస్తామన్నారు. ప్రతి కార్యకర్త తలేత్తుకు బతికేలా చేస్తానని తెలిపారు. మన ప్రభుత్వం వచ్చిన తర్వాత వైసిపి గుంట నక్కలు మన కార్యకర్తలకు రెచ్చగొట్టే విధానం అవలంబిస్తారని దానికి ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. యర్రగొండపాలెం నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండి పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దారవీడు మండల కన్వీనర్ మెట్టు శ్రీనివాసరెడ్డి, మాజీ మండల కన్వీనర్ గొట్టం శ్రీనివాస్ రెడ్డి, మాజీ జడ్పిటిసి గుమ్మ గంగరాజు, మాజీ ఎంపీపీ చంద్రగుంట్ల నాగేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి జడ్డ రవి, మరియు సర్పంచులు ఆకుముల శ్రీనివాసరెడ్డి, రామకృష్ణారెడ్డి, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, ఎంపిటిసిలు అనుబంధ విభాగాల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కోటపోలూరులో టీడీపీ నాయకుల సంబరాలు



(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్, జూన్ 17)
తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండలం కోటపోలూరు గ్రామంలో ఆదివారం సాయంత్రం తెలుగుదేశం పార్టీ నాయకులు సంబరాలు చేసుకొన్నారు. కోటాపోలూరు గ్రామంలో ఎర్రం మనోజ్ నాయుడు ఇంటి వద్ద ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు తెలుగుదేశం పార్టీ నాయకులు తెలుగు యువత నాయకులు అందరూ కలిసి, తెలుగుదేశం పార్టీ రూరల్ మండల అధ్యక్షులు కోక్కు శంకరయ్య ఆధ్వర్యంలో, తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు వాసం రెడ్డి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం నాడు మనోజ్ నాయుడు, వారి సతీమణి కృష్ణ తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. అనంతరం భారికెక్ కట్ చేసారు. అనంతరం కోక్కు శంకరయ్య మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలు మార్పు కోరుకున్నారని అందుకనే రాష్ట్రంలో కూటమి ప్రభంజనం జరిగిందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే దిశగా అడుగులు వేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ అధ్యక్షులు సుబ్రమణ్యం దామరాయి, సర్పంచి తిరుపాలు, ఆబాకు, మాజీ సర్పంచి జనార్ధన్ రూరల్ మండల్ ఎస్సీ సెల్ నాయకులు ఈదురు అరుణ్ ,రూరల్ మండల్ ప్రధాన కార్యదర్శి కైలాసం కిషోర్, తెలుగుదేశం పార్టీ నాయకులు పనభాకు నాగరాజు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎంబేటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింలకు అండగా వుంటాను ఆడపడుచుగా నన్ను ఆదరించిన ముస్లిం సమాజానికి బక్రీద్ శుభాకాంక్షలు

ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి







(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జూన్ 17)
కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి పడుగుపాడులోని బుడనశావలి, బుచ్చిరెడ్డిపాలెంలోని ఈద్గాలలో ముస్లిం సోదరులు ఆత్మీయ స్వాగతం పలికారు. బక్రీద్ పండుగను పండుగ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు ముస్లిం సోదరులతో కలిసి ప్రార్ధనలలో పాల్గొని మత పెద్దల ఆశీర్వాదాలు అందుకున్నారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు మాట్లాడుతూ రంజాన్ నెలలో ఎన్నికల ప్రచారం సందర్భంగా ఇఫ్తార్ విందులతో ఆదరించి తనను కోవూరు ఎమ్మెల్యేగా అఖండ మెజారిటీతో గెలిపించిన ముస్లిం సోదర సోదరీమణులకు ధన్యవాదాలు తెలిపారు. అల్లా ఆశీర్వాదాలతో నియోజకవర్గ ప్రజలు సుఖ శాంతులతో వుండాలని ఆకాంక్షించారు. ఏ సమస్య వచ్చినా తాను అండగా వుంటానని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు ముస్లిం సోదరులకు అభయమిచ్చారు. బక్రీద్ పండుగ సందర్భంగా మసీదులు, ప్రత్యేక ప్రార్ధనలు జరిపే ఈద్గాల వద్ద పారిశుధ్యం, యితర సౌకర్యాలకు సంబంధించి అధికారులను ఆదేశించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. వచ్చే బక్రీద్ నాటికీ బుచ్చిరెడ్డి పాళెం లోని ఈద్గా మరమ్మత్తులు చేయిస్తానని హామీ యిచ్చారు. ఈ సందర్భంగా కోవూరు నియోజకవర్గ పరిధిలోని ముస్లిం సోదర సోదరీమణులకు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

# మంత్రి ఆనంను కలిసిన ఎంపీ వేమిరెడ్డి, మంత్రి నారాయణ




**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జూన్ 17)**
రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని నగరంలోని సంతపేటలోని మంత్రి నివాసంలో పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మంత్రి పొంగూరు నారాయణ, జిల్లా కలెక్టర్ ఎం.హరి నారాయణన్ మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని, రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణని మంత్రి ఆనం పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సత్కరించారు.



# ఘనంగా బక్రీద్ పండుగ

## ఈద్గాల్లో పెద్ద ఎత్తున ప్రార్థనలు చేసిన ముస్లిం సోదరులు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 17)**
ఒంగోలు గద్దలగుంట దగ్గర ఈద్గాలో బక్రీద్ పండుగను పురస్కరించుకొని దర్గాలో ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున ప్రార్థనలు చేశారు. ఇబ్రహీం కుమారుడు ఇస్మాయిల్ను అల్లాకు బలిఇచ్చిన పర్వదినం పురస్కరించుకుని జరుపుకునే పవిత్రమైన పర్వదినం బక్రీద్ అని మర్కస్ మౌలానా హుస్సేన్ తెలిపారు. ఈ పర్వదిన నాడు సాటి పేదలకు సహాయం చేయాలని అల్లా ఆదేశించారని ఆయన తెలిపారు.









# పింఛన్ మంజూరు చేయండి సారూ....!

## ఎలక్షన్ కోడ్‌తో ఆగిపోయిన దయాలసిస్ ఫించన్‌లు

## ఇక్కట్లకు గురౌతున్న దయాలసిస్ రోగులు



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జూన్ 17)**
ఎలక్షన్ కోడ్ ముగిసింది పింఛన్ లు మంజూరు చేయండి సారూ అని దయాలసిస్ రోగులు వేడుకుంటున్నారు. కనిగిరి దయాలసిస్ కేంద్రంలో దాదాపు 120 మంది రోగులు డయాలసిస్ చేయించుకుంటున్నారు. వీరికి నెలకు మందులు ఖర్చుల క్రింద కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి రూ. 10వేలు అందిస్తున్నది. అయితే 108 అంబులెన్స్ ల ద్వారా ఉచితంగా కనిగిరికి వచ్చినా దయాలసిస్ ముగిసిన తర్వాత మాత్రం రోగులు సొంత ఖర్చులు పెట్టుకోవాల్సి వస్తుంది. ఒక్కోసారి అంబులెన్స్ లు రాకపోతే మాత్రం రానుపోను కలిపి రూ.1000లు, రూ.2000లు ఖర్చు కావాల్సిందే. ఈ పింఛన్ నగదుతో దయాలసిస్ రోగులు వారి స్వగ్రామం నుండి కనిగిరికి ఒకసారి రావడానికి రూ. 1000లు, రూ.2000లు ఖర్చు అవుతున్నది.

ఇక మెడిసిన్ కోసం అయితే ప్రభుత్వం ఇచ్చే పింఛన్ ఏమాత్రం సరిపోదు. ఎన్నికల ముందు నుండి ఇప్పటి వరకు దాదాపు 20మంది కొత్త రోగులు రాగా వారు ఫింఛన్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి డయాలసిస్ ఇన్ చార్జిని సంప్రదించగా ఎన్నికల కోడ్ తో దరఖాస్తు చేసుకునే ఆప్షన్ ఇవ్వలేదని సమాధానమిస్తున్నారు. ఎన్నికల కోడ్ ముగిసింది కదా అని అడుగగా మాకేమి తెలియదు గవర్నమెంటు వారిని అడగాలని సమాధానమిస్తున్నారు. దీంతో రోగులు డయాలసిస్ చేయించుకునేందుకు కనిగిరి రావాడానికి ఖర్చు లు భరించలేక నానా ఇబ్బందులు గురౌతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నూతన పింఛన్ లు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని డయాలసిస్ రోగులు కోరుతున్నారు.

# మంత్రి స్వామి, ఎంపీ మాగుంటను కలిసిన ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 17)**
ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఐవీ సుబ్బారావు ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లా యూనియన్ జిల్లా నాయకులతో కలిసి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ, దివాంగులు, సచివాలయం, వాలంటరీ వ్యవస్థ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్యను సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూల బొకేలు అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలను పరిష్కారానికి తమ వంతు ప్రయత్నం కృషి చేయాలని, జర్నలిస్టు అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సీనియర్ స్టేట్ కౌన్సిల్ సభ్యులైన కోనూరు శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అలుగుల సురేష్, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేష్ కుమార్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి కనకయ్య, జిల్లా యూనియన్ నేతలు బి వెంకట్రావు, శ్రీనివాసరావు, శంకర్, జైరామ్, సర్వేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఒంగోలు ఎంపి మాగుంటకు ఘన సత్కారం







**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూన్ 17)**
ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి సోమవారం సాయంత్రం మార్కాపురం కు వెళ్ళే క్రమంలో పొదిలి పట్టణంలోని హైదరాబాద్ రెస్టారెంట్ ఎదురుగా గల టీడీపీ కార్యాలయంలో కాసేపు ఆగారు. మాగుంట వస్తున్న సమాచారం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరై ఆయనను ఘనంగా సత్కరించారు. పూలమాలలు, బొకేలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఎంపి మాగుంటను సత్కరించిన వారిలో పొదిలి, కొనకనమిట్ల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మీగడ ఓబుల్‌రెడ్డి, మూరబోయిన బాబురావు యాదవ్, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి ఆవులూరి యలమంద, జిల్లా కార్యదర్శి యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, జిల్లా ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ భాష, ఉలవా గోపి, వెంకటేశ్వర్లు (సరైనోడు), సోమిశెట్టి శ్రీదేవి, కొనకనమిట్ల మండల పార్టీ మాజీ అధ్యక్షులు తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు దోర్నాలలో కూటమి సమావేశం



(షణ్ముఖ వెలుగు, పెద్ద దోర్నాల, జూన్ 17)
మండలంలోని మంగళవారం నాడు ఉదయం 10 గంటలకు దోర్నాల పట్టణంలోని మండల టిడిపి కన్వీనర్ యేర్వ మల్లికార్జున రెడ్డి ఆధ్వర్యంలో లహరి ఫంక్షన్ హాల్లో మండల సమావేశం జరుగుతుందని టీడీపీ నాయకులు తెలిపారు. ఈ మండల సమావేశానికి ముఖ్య అతిథిగా యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు హాజరవుతారన్నారు. మండలంలోని టీడీపీ, జనసేన, బీజేపీ, నాయకులు,కార్యకర్తలు, అభిమానులు అందరూ కలిసి పాల్గొనాలని దోర్నాల మండల టిడిపి కన్వీనర్ యేర్వ మల్లికార్జున రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.

# ఏబీఆర్ఎస్ఎం విస్తరణ, బలోపేతంపై దృష్టి

## ఉపాధ్యాయ సంఘం ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు, సవాళ్లపై చర్చ

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 17)**

అయోధ్యలో ఏబీఆర్ఎస్ఎం యొక్క మూడు రోజుల జాతీయ కార్యవర్గ సమావేశం క్లస్టర్ స్థాయిలో ఏబీఆర్ఎస్ఎంను బలోపేతం చేయడంపై దృష్టి సారించడంతో ముగిసింది. అయోధ్యలోని ఆచార్య నరేంద్ర దేవ్ అగ్రికల్చర్ అండ్ టెక్నాలజీ యూనివర్శిటీలో అఖిల భారతీయ రాష్ట్రీయ శైక్షిక్ మహాసంఘ్ మూడు రోజుల జాతీయ కార్యవర్గ సమావేశం సోమవారం ముగిసింది. క్లస్టర్ స్థాయిలో ఏబీఆర్ఎస్ఎం విస్తరణ, బలోపేతంపై దృష్టి సారించింది. జూన్ 15న ప్రారంభమైన ఎన్ఈసీ సమావేశంలో ఏబీఆర్ఎస్ఎం యొక్క పాఠశాల, ఉన్నత విద్యా విభాగాలు రెండింటిలోనూ ఉపాధ్యాయులు చురుకుగా పాల్గొన్నారు. వారు ఉపాధ్యాయ సంఘం ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు, సవాళ్లను చర్చించారు. పాఠశాల విద్య , ఉన్నత విద్యా విభాగాలకు చెందిన ఉపాధ్యాయులు వారు ఎదుర్కొంటున్న సమస్యలైన చెల్లింపు క్రమరాహిత్యాలు, అన్ని రాష్ట్రాల్లో ఎన్ఈపీ 2020 అమలు, బదిలీ విధానం, రాష్ట్ర స్థాయిలో ఉపాధ్యాయులు, ప్రొఫెసర్‌లకు సంబంధించిన సమస్యల గురించి చర్చించారు. ఈ ఆందోళనలను కేంద్ర ప్రభుత్వ స్థాయిలో లేవనెత్తాలని కేంద్ర సంస్థను అభ్యర్థించారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ జాతీయ బౌద్ధిక్ ప్రశిక్షణ ప్రముఖ్ సునీల్ భాయ్ మెహతా జీ సమాజంలోని వివిధ సమస్యలలో ఉపాధ్యాయులు పోషించే కీలక పాత్రను నొక్కి చెప్పారు. అధ్యాపకులు రోల్ మోడల్‌గా ఎలా పని చేస్తారో, సమాజాన్ని సానుకూలంగా ఎలా ప్రభావితం చేస్తారో ఆయన హైలైట్ చేశారు. క్లస్టర్ స్థాయిలో ఏబీఆర్ఎస్ఎం బలోపేతం గురించి కూడా మెహతా నొక్కిచెప్పారు. "క్లస్టర్ స్థాయిలో పని సహాయంతో, మేము యూనిట్ స్థాయి పనికి, అంటే పాఠశాలలకు చేరుకోగలు గుతామన్నారు. ఈ లక్ష్యాన్ని సాధించడానికి, మనమంతా హృదయ పూర్వకంగా చేపట్టాల్సిన సమగ్ర ప్రణాళిక చాలా అవసరమన్నారు. సమావేశంలో ఉపాధ్యాయులు తమ అనుభవాలను పంచుకోవడంతో పాటు పలు అంశాలపై చర్చించారు. వివిధ సామాజిక మరియు జాతీయ సమస్యలను పరిష్కరించడంలో ఉపాధ్యాయ సంఘం యొక్క ముఖ్యమైన పాత్రను కూడా చర్చలు కవర్ చేశాయి. అదనంగా, ఉపాధ్యాయులు సంస్థాగత విషయాలను పరిశీలించారు మరియు క్లస్టర్ మరియు పాఠశాల స్థాయిలలో ఏబీఆర్ఎస్ఎంను బలోపేతం చేయడానికి చర్యలను ప్రతిపాదించారు. పాఠశాలలను విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు సమాజానికి శక్తి వనరులుగా మార్చే లక్ష్యంతో "మేరా విద్యాలయ మేరా తీర్థ్" చర్చించబడిన ముఖ్య కార్యక్రమాలలో ఒకటి. ఈ చొరవ విద్యా వాతావరణాన్ని మెరుగుపరచడానికి ప్రయత్నిస్తుంది. ఇది సమాజ అభివృద్ధికి, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కేంద్ర బిందువుగా చేస్తుందన్నారు. వేడుకలకు జాతీయ ఉపాధ్యక్షుడు మహేంద్రకుమార్ అధ్యక్షత వహించారు. జాతీయ ఆర్గనైజింగ్ సెక్రటరీ మహేంద్ర కపూర్ సంస్థాగత అంశాలపై ప్రసంగిస్తూ ఉపాధ్యాయ సంఘం, జాతి సంక్షేమం కోసం జాతీయ కార్యవర్గ సభ్యులు అప్రమత్తంగా, చురుగ్గా వ్యవహరించాలని కోరారు.





# ఎమ్మెల్యే కందులను కలిసిన నాగరాజుకుంట గ్రామస్తులు



**(షణ్ముఖ వెలుగు, వెంకటగిరి, జూన్ 17)**

ఇటీవల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు, మార్కాపురం ఎమ్మెల్యేగా కందుల నారాయణరెడ్డి ఘన విజయం సాధించిన నేపథ్యంలో మార్కాపురం నియోజకవర్గంలోని కొనకనమిట్ల మండలం నాగరాజుకుంట గ్రామానికి చెందిన పది మంది తెలుగుదేశం కార్యకర్తలు తమ మొక్కును చెల్లించేందుకు తిరుమల శ్రీవారి దర్శనానికి నాగరాజుకుంట గ్రామం నుంచి తిరుమలకు కాలినడకన బయలుదేరారు. ఈ నేపథ్యంలో మార్గమధ్యంలో శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని వెంకటగిరి వద్ద మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి వారిని కలసి కుశల ప్రశ్నలు వేసి వారితో కాసేపు ముచ్చటించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో తెలుగుయువత రాష్ట్ర కార్యదర్శి కామసాని రామిరెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జి కుందూరు కాశిరెడ్డి, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బారాషాహీద్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి





**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జూన్ 17)**

బక్రీద్ పండుగ సందర్భంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని బారాషాహీద్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు. బక్రీద్ అంటే నాకు వ్యక్తిగతంగా సెంటిమెంట్ అన్నారు. నేను ఎమ్మెల్యే కాకముందు ఓ రాజకీయ కార్యకర్తగా నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో 141 రోజుల ఇంటింటికి మహాపాదయాత్రను ప్రారంభించింది పవిత్ర బక్రీదు పర్వదినం రోజు అని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి గుర్తు చేసుకున్నారు.

# మంత్రి ఆనంను కలిసి శుభాకాంక్షలు తెలిపిన చేజర్ల టిడిపి నాయకులు



**(షణ్ముఖ వెలుగు, చేజర్ల, జూన్ 17)**

దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని నెల్లూరు ఆయన నివాసంలో చేజర్ల మండలం ముస్లిం మైనార్టీ తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ సిరాజుద్దీన్ చేజర్ల ఆర్యవైశ్య మండల అధ్యక్షుడు పువ్వాడీ శ్రీనివాసరావు చేజర్ల మండలం సొసైటీ అధ్యక్షులు భూదల్ల వీర రాఘవరెడ్డి చేజర్ల మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ దళిత నాయకులు సోమవరపు హజరత్తయ్య తిమ్మాయిపాలెం ముస్లిం మైనార్టీ టిడిపి నాయకులు సయ్యద్ షకుర్ తదితరులు పాల్గొని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి దేవదాయ శాఖ పదవి ఇవ్వడంపై హర్షం వ్యక్తం చేస్తూ పూల బొకేలతో శాలువాలతో ఘనంగా అభినందనలు తెలిపారు. మండల ముస్లిం మైనారిటీ టిడిపి నాయకులు షేక్ సిరాజ్ మాట్లాడుతూ మంత్రిగా ఎన్నికవ్వడం మాకు చాలా ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఆత్మకూరు నియోజకవర్గం ప్రజలకు అభివృద్ధి చేయడంలో ముందుండి అనేక కార్యక్రమాలు ఆయన ద్వారా జరుగుతాయని సంతోషం వ్యక్తం చేశారు. త్వరలోనే పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టే దిశగా ఆయన అడుగులు ముందుకు వేస్తున్నట్లు తెలిపారు. ఆర్యవైశ్య మండల అధ్యక్షులు పువ్వాడ శ్రీనివాసులు, నెల్లూరు కిమ్స్ హాస్పిటల్ డైరెక్టర్ తాళ్లూరు గిరినాయుడుని కలిసి టిడిపి పార్టీ అధికారంలోకి వచ్చినందుకు శుభాకాంక్షలు తెలియజేశారు, అలాగే ఆనం రామనారాయణ రెడ్డి ఆత్మకూరు నియోజకవర్గంలో గెలుపొందేందుకు తాళ్లూరు గిరి నాయుడు ఎనలేని కృషి చేశారని అందుకు సంతోషం వ్యక్తం చేస్తున్నామని తెలిపారు.



# బారాషహీద్ దర్గాను సందర్శించిన మంత్రులు ఆనం, నారాయణ, ఎంపీ వేమిరెడ్డి



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జూన్ 17)**

బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని నగరంలోని బారాషహీద్ దర్గాను పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, రాష్ట్ర మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, పొంగూరు నారాయణ సందర్శించారు. దర్గాలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుని ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీ, మంత్రులు అందరి సహకారంతో భవిష్యత్తులో బారాషహీద్ దర్గా అభివృద్ధికి కృషి చేస్తామని ఎంపీ, మంత్రులు వెల్లడించారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL 16448. e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com